


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...


తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 2976 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | శనివారం | 15 జూన్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-

# ఏపీలో బాబు ఫ్యూచర్ స్టెప్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి మహామహులైన సీనియర్లకు చంద్రబాబు క్యాబినెట్ లో స్థానం లభించలేదు. మూడు నెలల క్రితం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రివర్గంలో స్థానం లభించింది. కానీ నాలుగు దశాబ్దాలుగా పార్టీకి వెన్నెముకగా నిలిచిన వారికి మాత్రం క్యాబినెట్ లో చోటు దక్కలేదు. దీనిపై ఏపీలో గట్టి చర్చనే నడుస్తుంది. అయితే చంద్రబాబు ఫ్యూచర్ స్టెప్ లో భాగమే ఈ మంత్రి పదవుల పంపకం అని అంటున్నారు. పార్టీకి గట్టి భవిష్యత్ కోసం ఈ అవకాశాన్ని చంద్రబాబు వినియోగించుకున్నారని చెబుతున్నారు. చింతకాయల అయ్యన్నపాత్రుడు, కళావెంకట్రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, అశోక్ గజపతిరాజు, యనమల రామక్రిష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, బండారు సత్యనారాయణ మూర్తి, ప్రత్తిపాటి పుల్లారావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరిటాల సునీత, గంటా శ్రీనివాసరావు ఇవన్నీ టీడీపీలో పెద్ద తలకాయలు. కానీ మంత్రివర్గ విస్తరణలో వీరెవ్వరికీ చోటు లభించలేదు. పార్ట అనుమతి లేకుండా కొన్ని పొరపాట్లు చేసిన గంటా మినహా మిగతా వారంతా టీడీపీనే శ్వాసగా బతికిన వారు అనడంలో అతిశయోక్తి లేదు. అయితే ఏపీలో కొలువుదీరిన 24 మంది మంత్రులలో 20 మంది టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్నారు. వీళ్లలో 17 మంది కొత్తవాళ్లు కాగా ఎనిమిది మంది పూర్తిగా కొత్తవాళ్లు. ఇప్పటి వరకు వాళ్లకు అసెంబ్లీ మొహం కూడా

మిగతా 2లో

అక్రమమైనింగ్ తవ్వకాలపై నకుల సురేష్

# ఫిర్యాదుపై స్పందన






**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం నల్లగొండ పంచాయితీ పరిధిలో సర్వే నెంబర్ 241 /3లో జరుగుతున్న అక్రమ మైనింగ్ కొండ తవ్వకాలపై గౌరవ జాతీయ హరిత ట్రిబ్యునల్ నందు చిన్న కొండేపూడి కి చెందిన చిడిపి నకుల సురేష్ ఫిర్యాదు పై స్పందించి నల్లగొండ వద్ద మైనింగ్ చేస్తున్న వారికి నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ప్రతి వాదులుగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మరియు సీతానగరం మండల ఎమ్మార్వో, ఎంపీ డీవో, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ, సీతానగరం సబ్ ఇన్స్పెక్టర్, రఘుదేవపురమునకు చెందిన కోళ్ళ ఫారం యజమాని పెందుర్తి హనుమంతరావు ఉన్నారు. ఈ కేసులో

మిగతా 2లో

## జీ7 సదస్సులో మారిన మోడీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత్‌లో జరుగుతున్నవి అంటూ వాషింగ్టన్ పోస్టు సహా పాకిస్తాన్ పత్రికలు తీవ్రస్థాయిలో వార్తలు గుప్పించాయి. మత పరంగా రాజకీయాలు చేయడం.. బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య. తాజాగా ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లోనూ బీజేపీ ఈ పంథానే ఎంచుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పదే పదే మతపరమైన

మిగతా 2లో

## హోంమంత్రిగా వంగలపూడి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ కొత్త మంత్రివర్గం కొలువు తీరింది. శాఖలను తాజాగా ముఖ్యమంత్రి చంద్ర బాబు ప్రకటించారు. ఏపీ కొత్త మంత్రివర్గం కొలువు తీరింది. శాఖలను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అత్యంత కీలకంగా అంతా భావించే హోం మంత్రిత్వ శాఖ ఉత్తరాంధ్రాకు దక్కడం విశేషం. ఉమ్మడి విశాఖ

మిగతా 2లో

## డిప్యూటీ సీఎంగా పవన్‌కల్యాణ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ ఉపముఖ్యమంత్రి హోదాను పొందారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఇలా డిప్యూటీ సీఎం పోస్ట్ తో పాటు కీలకమైన శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించ నున్నారు. అందులో ప్రధానంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, సైన్స్‌టెక్నాలజీ వంటి కీలక

మిగతా 2లో

పల్లాకి ఏపీ టీడీపీ

## అధ్యక్ష బాధ్యతలు



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉత్తరాంధ్రా మీద టీడీపీ ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా ఉంది. అత్యంత కీలకమైన హోం మంత్రి పదవిని ఆ ప్రాంతానికి ఇచ్చిన టీడీపీ ఇపుడు మరో పెద్ద పదవికి అదే ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ గా పల్లా శ్రీనివాసరావుని నియమించేందుకు టీడీపీ సిద్ధంగా ఉందని అంటున్నారు. ఏపీలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన వారు పల్లా శ్రీనివాసరావు. ఆయన తాజా ఎన్నికల్లో

మిగతా 2లో

## జనసేనకే సినిమా శాఖ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో నూతన ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం కొలువుదీరిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేయగా.. పవన్ తో పాటు మరో 23 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా తాజాగా మంత్రులకు శాఖలు కేటాయించారు చంద్రబాబు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ అధినేతగా ఉన్న జనసేనకే సినిమాటోగ్రఫీ శాఖ కేటాయించారు. అవును... ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువు దీరింది. ఈ సమయంలో నేడు మంత్రులకు శాఖలు కేటాయించారు. ఇందులో భాగంగా ప్రధానంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి

మిగతా 2లో

చంద్రబాబు నాయకత్వంలో

## ఎపికి ఉజ్వల భవిష్యత్తు

అభివృద్ధి, సంక్షేమ పాలనకు...
ఐదు సంతకాలే నిదర్శనం
కక్ష సాధింపు చర్యలకు స్థానమే ఉండదు
రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడి
ప్రజా విజయం ఇచ్చారు
ప్రెస్ క్లబ్‌లో గన్ని కృష్ణ కేక్ కట్ చేసి సంబరాలు



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునాయుడు ఎప్పుడు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పరిపాలన చేసారని, నాలుగవసారి ప్రమాణ స్వీకారం చేసిన ఆయన మరోసారి దాన్ని రుజువు చేస్తూ చేసిన తొలి 5 సంతకాలు అభివృద్ధి సంక్షేమం కోసమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో పాటు తొలి ఐదు సంతకాలు అభివృద్ధి

మిగతా 2లో

## అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం

*రాజమండ్రిలో ప్రశాంత ఆరోగ్యకర రాజకీయాలు నడపాలి... ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేయాలి*

*కక్ష పూరిత విధానాలు సరికాదు... శిలాఫలకం పునరుద్ధరణ స్వాగతిస్తున్నాం... ఫ్లైఓవర్ నిర్మాణంలో భరత్ రామ్ కృషిని కొట్టివేయలేం*

*ఓటమిపై లోతుగా విశ్లేషించుకుంటున్నాం... కార్యకర్తలకు అన్ని విధాల అండగా నిలబడతాం : వైసిపి నగర అధ్యక్షులు అడపా శ్రీహరి*



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్: అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అడపా శ్రీహరి సూచించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అడపా శ్రీహరి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపొందిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,ఎంపి పురంధేశ్వరి, మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కందుల దుర్గేష్‌కు అభినందనలు తెలియజేశారు.కొత్త ప్రభుత్వం చేసే

మిగతా 2లో

## ఫోక్సో కేసులో మాజీ సీఎంకు మధ్యంత బెయిల్



**బెంగళూరు :** పోక్సో కేసులో కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడియూరప్పకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది. మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప, బాధితుల తరపు న్యాయవాదుల వాదనలు విన్న కర్ణాటక హైకోర్టు ఎట్టకేలకు మాజీ సీఎం బీఎస్ యడియూరప్పకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు యడ్యూరప్పను అరెస్టు చేయవద్దని కర్ణాటక హైకోర్టు సీఐడీ పోలీసు అధికారులను ఆదేశించింది. నేను చెప్పుతో మాత్రమే కొట్టాను, హత్య ఎవరు చేశారో తెలీదు, స్టార్ హీరో గర్ల్ ఫ్రెండ్ సంచలనం ఇదే సమయంలో బీఎస్ యడియూరప్ప కేసు విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. 17 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న ఆరోపణలపై పోక్సో కేసులో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడ్యూరప్పకు కర్ణాటక హైకోర్టు షరతులతో కూడిన

మిగతా 2లో

బాబుకు చెలగాటం..

## రేవంత్‌కు ప్రాణసంకటం !



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకుని 5 ఫైళ్ల మీద సంతకాలు చేసి 24 గంటలు గడవక ముందే తెలంగాణలో ప్రకంపనలు మొదలయ్యాయి. పదవీ బాధ్యతలు స్వీకరిస్తూ చంద్రబాబు 16,347 ఉద్యోగాలతో మెగా డీఎస్సీపై తొలి సంతకం, రెండో సంతకం ‘ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు’పై పించన్లు రూ. 4 వేలకు పెంచుతూ మూడో సంతకం , అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై నాలుగో సంతకం, స్కిల్ సెన్సస్‌పై అయిదో సంతకం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో 13 అంశాలపై ఆరు గ్యారంటీలు ఇస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విపక్షాల విమర్శలు మొదలయ్యాయి. ‘ముఖ్యమంత్రి రేవంత్ పక్క రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడి ఆరు నెలలైనా హామీలు అమలు

మిగతా 2లో

## తల్లి మాటే వేదవాక్కు

***తొలి సంతకానికి ముందు తల్లి మాటను ఫాలో అయిన రామ్మోహన్ నాయుడు***



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** మోడీ సర్కారులో కేంద్ర మంత్రిగా చోటు దక్కించుకున్న టీడీపీ ఎంపీ రామ్మోహన్‌నాయుడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మోడీ మంత్రివర్గంలో అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచిన అతనికి 2014లోని ఎన్డీయే ప్రభుత్వంలో అత్యంత సీనియర్ అయిన అశోక్ గజపతిరాజుకు కేటాయించిన పౌర విమానాయాన శాఖను ఈసారి రామ్మోహన్ నాయుడికి కేటాయించటం ఆసక్తికరంగా మారింది. దేశంలోని అత్యంత కీలకమైన శాఖల్లో ఒకటిగా విమానయాన

మిగతా 2లో

# ఎడిటర్ వాయిస్

## ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లు

అక్కటా ఏమిటీ విధి వైపరీత్యం! చంద్రబాబు పట్టాభిషేకానికి నేను వెళ్లటం ఏమిటీ? వెళితిని పో.. ఏదో ఒక మూలన కూర్చోకుండా అమిత్ షా అన్నను మర్యాదగా పలకరించాలనుకోవటం ఏమిటి? అనుకుంటిని పో-నా నమస్కారానికి తిరస్కారంగా నన్ను చీవాట్లు పెట్టటం ఏమిటి? అన్నగనుక దాన్లో తప్పులేదు! పక్కనే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఇంకా పార్టీ పెద్దలు, ఇతరులు అనేక మంది చూస్తుండగానే బహిరంగ వేదిక మీద అలా చేయవచ్చా? అయినా అంత తప్పు నేనేం చేశాను? పోనీ నా అపరాధం ఏదైనా ఉంటే నాలుగ్గోడల మధ్య చీవాట్లు వేయవచ్చు. ఇలా బహిరంగ వేదిక మీద, టీవీల ప్రత్యక్ష ప్రసారం జరుగుతోందని తెలిసి కూడా అమిత్ అన్నకు అంత ఆగ్రహం రావటం ఏమిటి? నన్ను అవమానించటం ఏమిటి, తెలంగాణ గవర్నర్‌గా ఉండగా కెసిఆర్ చేసిన అవమానం దీనితో పోలిస్తే చాలా చిన్నది. అమిత్ అన్న చేసింది భరించలేనిదిగా ఉంది. బేటీ బచావో అంటూ మోదీ ఇచ్చిన నినాదాన్ని అమిత్ అన్న విస్మరించి ఇలా అవమానించటం ఏమిటి? ఉన్న గవర్నర్ ఉద్యోగం వదులుకొని కేంద్ర మంత్రి పదవి మీద ఆశతో బరిలో దిగి అటు ఎన్నికల్లో ఓడి ఇటు అమిత్ అన్నతో చీవాట్లు తిన్న తరువాత నేను రాష్ట్రంలో తలెత్తుకోగలనా? కింకర్తవ్యం ఏమిటి? ఇలా పరిపరి విధాలుగా తెలంగాణ మాజీ గవర్నర్, తమిళనాడు బిజెపి నేత తమిళిసై సౌందర్‌రాజన్ మథనపడుతుంటూ ఉండి ఉండాలి. ఎందుకంటే కొన్ని లక్షల మంది చూస్తుండగా జరిగిన ఉదంతాన్ని ఎవరైనా జీర్ణించుకోవటం కష్టం. 2024 జూన్ 12న బుధవారం నాడు విజయవాడ సమీపంలోని కేసరపల్లిలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రుల ప్రమాణోత్సవానికి హాజరైన అనేక మంది బిజెపి ప్రముఖుల్లో తమిళిసై ఒకరు. వేదిక మీద ఆసీనులైన అమిత్ షా, పక్కనే ఉన్న వెంకయ్య నాయుడికి ఆమె నమస్కారం చేయగానే అమిత్ షా ముఖ కవళికలు మారిపోయాయి. అభివాదం చేసి వెళుతున్న ఆమెను వెనక్కు పిలిచి వేలు చూపుతూ తీవ్రంగా హెచ్చరిక లేదా మందలించినట్లు కనిపించింది. ఆమె ఏదో వివరణ ఇవ్వబోగా అదేమీ కుదరదన్నట్లు కనిపించింది. ఇదంతా క్షణాల్లోనే జరిగింది. ఏం మాట్లాడింది పక్కనున్న వెంకయ్య నాయుడు, ఇతర బిజెపి నేతలు నోరు విప్పితేనే వాస్తవం తెలుస్తుంది. ఈ దృశ్యం సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున ప్రచారమైంది. మీడియా సంస్థలు విశ్లేషణలు వెలువరించాయి. తమిళనాడు బిజెపిలో ఉన్న కుమ్ములాటల గురించే అమిత్ షా మందలించినట్లు పేర్కొన్నాయి. మీడియా వ్యాఖ్యానాలను పక్కన పెడదాం. "తమిళిసై అక్కను అమిత్ షా గారు తీవ్రంగా మందలించినట్లు దానిలో కనిపిస్తున్నది. అయితే బహిరంగంగా చేసిన ఈ "హెచ్చరిక"కు కారణం ఏదై ఉండవచ్చు? అవాంఛనీయ బహిరంగ వ్యాఖ్యలా?" అని ఏకంగా తమిళనాడు బిజెపి ఐ.టి విభాగపు ఉపాధ్యక్షుడు కార్తిక్ గోపీనాథ్ ఎక్స్‌లో స్పందించారు. ఎక్కువ జనాలు సదరు వీడియోను చూడలేదేమో దాన్ని కూడా జత చేశారు. తాజా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నేత అన్నామలై అద్భుతాలు సృష్టించబోతున్నారు, తమిళనాడు రాజకీయ చరిత్రను తిరగరాయబోతున్నారన్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఏ పార్టీతో పొత్తు లేకుండా డిఎంకె నాయకత్వం లోని కూటమిని మట్టి కరిపిస్తారని చెప్పారు.



ఎడిటర్: కె. సుశీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ఫ్యూచర్ స్టెప్

తెలియదు. ముఖ్యంగా విశాఖ, విజయనగరం, తూర్పుగోదావరి, కడప జిల్లాలలో జూనియర్లకే మంత్రి పదవులు దక్కాయి. ఆయా జిల్లాలలో సీనియర్ల మధ్య ఉన్న విభేదాలు, ఆధిపత్య పోరును కట్టడి చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. విశాఖ జిల్లాలో చింతకాయల, గంటా,బండారు సత్యనారాయణలు సీనియర్లు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో గంటా కొన్నాళ్లు పార్టీకి దూరంగా మెలిగారు. పార్టీకి చెప్పకుండా పదవికి రాజీనామా చేశారు. చింతకాయల ప్రతిపక్షంలో పోరాటం చేసి జైలుకు కూడా వెళ్లివచ్చారు. కానీ అక్కడ గంటా, చింతకాయల కట్టడి కోసం పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితను క్యాబినెట్ లోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. విజయనగరం జిల్లాలో అశోకగజపతిరాజు, కళా వెంకట్రావు కుటుంబాలు సీనియర్లు. కళా వెంకట్రావు ఏకంగా చీపురుపల్లిలో వైసిపీ మంత్రి బొత్స సత్యనారాయణను మట్టి కరిపించారు. అశోక్‌గజపతి రాజు కుమార్తె పూసపాటి అదితి విజయలక్ష్మి విజయనగరంలో కోలగట్ల వీరభద్రస్వామిని ఏకంగా 60 వేల మెజారిటీతో ఓడించారు. అయితే గజపతినగరంలో బొత్స సోదరుడు అప్పల నరసయ్యను ఓడించిన కొండపల్లి శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇచ్చి చంద్రబాబు తన మార్క్ చూపించారు. ఇక్కడ కళా, అశోక గజపతి కుటుంబాలను బ్యాలెన్స్ చేయడానికి చంద్రబాబు యువసూత్రం పాటించినట్టు చెబుతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో యనమల, చినరాజప్ప, బుచ్చయ్య, జ్యోతుల నెహ్రూలు పార్టీకి పట్టుగొమ్మలు. దశాబ్దాలుగా పార్టీని అంటిపెట్టుకుని వస్తున్నారు. కానీ వీరందరిని కాదని నెల క్రితం పార్టీలోకి వచ్చిన రామచంద్రాపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్ కు మంత్రి వర్గంలో అవకాశం కల్పించారు.

## ఫిర్యాదుపై స్పందన

తదుపరి వాయిదా 8/7/ 2024 న గౌరవ జాతీయ హరిత ట్రిబ్యునల్ నందు జరుగుతుందని ఈ కేసులో కొట్టుడు రూపాయల ప్రభుత్వ ధనం వృథా అవ్వడం పర్యావరణానికి నష్టం కలిగేటట్లు సహజ సిద్ధమైన గ్రామాల కొండలు తవ్వేయ్యడం విషయంలో న్యాయం జరగాలని ప్రజా శ్రేయస్సు కోరి న్యాయపోరాటం చేస్తున్నానని నకుల్ సురేష్ పత్రికల వారికి తెలియజేశారు.

## జీ7 సదస్సులో మారిన మోడీ

వ్యాఖ్యలు చేశారు. దీనిపై విమర్శలు మిందిపడినా ఆయన పట్టించుకోలేదు. మతపరంగా హిందూ వర్గాలను ఆయన ఆకర్షించే ప్రయత్నం చేశారు. అయితే.. ఇదే విషయంపై ప్రపంచ మీడియా కూడా ఎన్నికల సమయంలో మోడీని తప్పుబట్టింది. భారత్‌లో జరుగుతున్నవి మతపరమైన ఎన్నికలు అంటూ వాషింగ్టన్ పోస్టు సహా పాకిస్తాన్ పత్రికలు తీవ్రస్థాయిలో వార్తలు గుప్పించాయి. అయినప్పటికీ మోడీ లెక్కచేయలేదు. మతపరమైన చీలిక ద్వారా.. బీజేపీకి 400 స్థానాలు వస్తాయని ఆయన నమ్మినట్టు ఉన్నారు. కానీ, ఫలితం వచ్చిన తర్వాత.. వాటి సంగతి ఏంటనేది ఆయనకు బీజేపీకి కూడా తెలిసివచ్చింది. 2019లో 303 స్థానా లు గెలిచిన బీజేపీ తాజా ఎన్నికల్లో 240 సీట్లకు పడిపోయింది. కూటమి పార్టీల దన్నుతో అధికారం దక్కించుకున్నారు కానీ.. మానసికంగామోడీ మాత్రం నలిగిపోయారు.

## హోంమంత్రిగా వంగలపూడి

జిల్లా నుంచి ఏకైక మంత్రిగా ఉన్న వంగలపూడి అనితకు హోం మంత్రిత్వ శాఖను చంద్రబాబు కేటాయించారు. పాయకరావుపేటకు చెందిన అనిత 2024 ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆమె పూర్వాశ్రమంలో టీచర్ గా పనిచేశారు. ఇపుడు ఏకంగా హోం మంత్రి అయ్యారు. టీడీపీ గత పదేళ్ళుగా ఆమె అంచెలంచెలుగా ఎదిగారు. తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఆమె పనిచేశారు. ఇదిలా ఉండగా వంగలపూడి అనితకు హోం మంత్రిత్వ శాఖను కేటాయించడంతో ఉత్తరాంధ్రాకు విశేష ప్రాధాన్యత మంత్రిమండలిలో లభించినట్లు అయింది. ఉత్తరాంధ్రకు హోం శాఖ దక్కడం ఇది రెండోసారి గతంలో అంటే 1988లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన కిమిడి కళా వెంకటరావు హోం మంత్రిగా పనిచేశారు. ఆ తరువాత ఇన్నాళ్ళకు పోలీస్ మంత్రి శాఖ ఉత్తరాంధ్రకు రావడం, విశాఖకే దక్కడం విశేషంగా చెప్పుకుంటున్నారు. లేడీ ఫైర్ బ్రాండ్ గా పేరున్న అనిత హోంమంత్రి గా తనదైన శైలిలో పనితీరుని చూపించి అందరి మన్ననలు అందుకుంటారని భావిస్తున్నారు.

## డీప్యూటీ సీఎంగా పవన్‌కల్యాణ్

శాఖలు పవన్ కు కేటాయించబడ్డాయి. ఈ సమయంలో పవన్ సెక్యూరిటీ విషయం హాట్ టాపిక్ గా మారింది. అవును... మొన్న పవర్ స్టార్, నిన్న జనసేన అధినేత, నేడు వీటిన్నింటితోపాటు ఏపీ మంత్రి, ఉప ముఖ్యమంత్రి అయ్యారు పవన్ కల్యాణ్. ఈ సమయంలో ఆయన సెక్యూరిటీకి సంబంధించిన చర్చ తెరపైకి వచ్చింది. వాస్తవానికి జనసేన అధినేత అయినప్పటినుంచీ పవన్ కు సెక్యూరిటీ బాగా పెరిగింది. ఇందులో భాగంగా ఆయన ప్రైవేటు సెక్యూరిటీని నియమించుకున్నారు. గతంలో తనను హత్య చేయాలని ఇంటివద్ద రెక్కీ నిర్వహించారని.. తనను టార్గెట్ చేశారని.. తనకు థ్రెట్ ఉందని.. అందుకే ఎప్పుడైనా అభిమాను లను, కార్యకర్తలను దూరం పెడితే అర్థం చేసుకోమని పవన్ పలు మార్లు తెలిపారు. ఇటీవల పిఠాపురంలో బ్లేడ్లు పట్టుకుని తనను, తన సెక్యూరిటీని చీల్చే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఈ సమయంలో పవన్ సెక్యూరిటీ విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అంటున్నారు. ఇందులో భాగంగా... ప్రస్తు తం అందుతున్న సమాచారం మేరకు పవన్ కల్యాణ్ కు ఉన్నత స్థాయి భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర బల గాలను కోరిందని తెలుస్తుంది. ప్రస్తుతం ఆయన డిప్యూటీ సీఎంగా ఉన్నందున ఆయన కాన్వాయ్ లో ఒక ఎస్పీజీ కమాండో, రెండు ఎన్.ఎస్.జీ కామాండోలతో కూడిన 4 కార్లు ఉంటాయని అంటున్నారు.

## అధ్యక్ష బాధ్యతలు

గాజువాక నుంచి 94 వేల పై చిలుకు మెజారిటీని సొంతం చేసుకున్నారు. ఆయనకు కచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని భావించారు. అయితే అది వివిధ సామాజిక వర్గ సమీకరణల వల్ల దక్కలేదు. దాంతో పల్లాకు మరో కీలకమైన పదవిని చంద్రబాబు రెడీ చేశారు అని అంటున్నారు. ఏపీ టీడీపీ అధ్యక్ష బాధ్యతలు పల్లాకు అప్పగించబోతున్నారు అని అంటున్నారు. బలమైన యాదవ సామాజిక వర్గానికి చెందిన పల్ల కుటుంబం దశాబ్దాలుగా టీడీపీని అట్టేబెట్టుకుని ఉంది. ఆ కుటుంబం నుంచి పల్లా శిం హాచలం గతంలో ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన రాజకీయ వారసుడిగా రంగంలోకి దిగిన పల్లా శ్రీనివాస్ రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. పార్టీ పట్ల విధేయత నిబద్ధత ఆయనకు ఉన్నాయి. యువకుడు ఉత్సాహవంతుడు కావడం విద్యాధికుడు కావడం ఆయనకు ఈ పదవి దక్కడానికి మరో కారణం అని అంటున్నారు. ఉత్తరాంధ్రాలో వరసగా బీసీ సామాజిక వర్గాలకే టీడీపీ ఈ పదవిని ఇస్తోంది. మొట్టమొదటగా ఏపీ టీడీపీ అధ్యక్షుడు అయింది మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు.

## జనసేనకే సినిమా శాఖ

అటవీ, సైన్స్, టెక్నాలజీ వంటి కీలక శాఖలను కేటాయించారు. ఇదే సమయంలో జనసేన పార్టీ నేతకే సినిమాటోగ్రఫీ శాఖ కేటాయించబడింది. ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వేళ సినిమాటోగ్రఫీ శాఖ ఎవరికి ఇస్తారనే చర్చ జరిగింది. పైగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మంత్రిగా ఉన్న ప్రభుత్వం కావడంతో దీనిపై మరింత ఆసక్తి నెలకొంది. అయితే చాలా మంది భావించినట్లుగానే ఆ శాఖ జనసేనకు దక్కింది. ఈ సందర్భంగా కందుల దుర్గేష్ కు సినిమాలకూ ఏమిటి సంబంధం అనే చర్చ తెరపైకి వచ్చింది! అయితే... చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే... కందుల దుర్గేష్ 1991లోనే నిర్మాతగా వ్యవహరించారు. ఇందులో భాగంగా భానుచందర్, శోభన హీరో హీరోయిన్లుగా నటించిన "కీచురాళ్లు" సినిమాకు ఆయన నిర్మాతగా ఉన్నారు. ఆ సినిమాకి గీతాకృష్ణ దర్శకులు కాగా... ఇళయరాజా సంగీతాన్ని అందించారు. ఇదే సమయంలో ఆ కీచురాళ్లు సినిమాతోపాటు తదనంతర కాలంలో పలు సినిమాలకూ నిర్మాతగా వ్యవహరించారని.. ఆయనకు సినిమా ఇండస్ట్రీపై అవగాహనే కాదు అవసరైనమేర పరిజ్ఞానం కూడా ఉందని అంటున్నారు. దీంతో... ఈ శాఖకు కందుల దుర్గేష్ మంచి ఆప్షనే అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. కాగా... గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీ గా పనిచేసిన కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్.. అలియాస్ కందుల దుర్గేష్... అనంతరం జనసేనలో చేరి తొలినుంచీ కీలకంగా పనిచేశారు. ఈ క్రమంలో 2019 ఎన్నికల్లో ఓడిపోయినా.. ఈ ఎన్నికల్లో గెలిచి మంత్రిపదవి చేపట్టారు. మరి ఈయన ఆధ్వర్యంలో సినిమాటోగ్రఫీ శాఖ ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకుంటుందనేది వేచి చూడాలి.

## ఎపికి ఉజ్వల భవిష్యత్తు

సంక్షేమం కోసం పెట్టినందుకు పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్‌లో రాక్షస ప్రభుత్వాన్ని ప్రజలు పక్కకు నెట్టారని, చంద్రబాబులాంటి విజనరీ నాయకుడిని ప్రజలు కోరుకున్నారని, అందుకే ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజా విజయం నమోదయిందని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నేరుగా లక్ష మంది మాత్రమే చూసిన టీవీల ద్వారా, ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా, మొబైల్ ద్వారా కోట్లాదిమంది వీక్షించారని గన్ని కృష్ణ తెలిపారు. ఎన్నికలలో ప్రజలకు ఏ హామీలు అయితే ఇచ్చారో ఆ హామీలను నెరవేరుస్తూ తొలి 5 సంతకాలను అభివృద్ధి సంక్షేమం కోసమే కేటాయించారని అన్నారు.లక్షల మంది నిరుద్యోగుల ఎదురుచూపులు ఫలించేలా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేసే దస్త్రంపై నిరుద్యోగుల సమక్షంలో మొట్టమొదటి సంతకంచేశారని అన్నారు.జగన్ చేతిలో మోసపోయిన నిరుద్యోగులకు చంద్రబాబు అండగా నిలిచారని కొనియాడారు.ప్రజల ఆస్తులను కొల్లగొట్టేందుకు జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన అత్యంత దుర్మార్గపు, రాకాసి చట్టమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు ఫైల్ పై భూవివాదాల బాధితులు, రైతుల సమక్షంలో చంద్రబాబు రెండో సంతకం పెట్టారని తెలిపారు. ఈ యాక్ట్ రద్దు కోసం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఇన్చార్జ్ గా చాలా సమావేశాలు,అవగాహన సదస్సులు నిర్వహించి పార్టీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళామని,ఆయన రెండో సంతకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని అన్నారు.లక్షల మంది లబ్ధిదారులకు మేలు కలిగేలా సామాజిక భద్రత పింఛన్లను రూ.4వేలకు పెంచుతూ లబ్ధిదారుల సమక్షంలో మూడో సంతకం చేశారని,అవ్వ,తాతలు,వికలాంగులు,వితంతువుల విషయంలో తొలి నుంచి చంద్రబాబు వారి పక్షాన నిలుస్తూనే ఉన్నారని అన్నారు.యువత, విద్యార్థుల్లో నైపుణ్యాలు గుర్తించి ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు వీలుగా నైపుణ్య గణన (స్కిల్ సెన్సస్) దస్త్రంపై విద్యార్థులు, యువత సమక్షంలో నాలుగో సంతకం చేయడం వలన యువతలో ఆనందోత్సవాలు వచ్చాయన్నారు. లక్షల మంది పేద ప్రజలు, అభాగ్యుల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తూ పేద ప్రజల సమక్షంలో ఐదో సంతకం చేశారని,జగన్ అధికారంలోకి రాగానే పేదవాడి కడుపు కొడుతూ అన్న క్యాంటీన్లు మూసివేయడం దారుణమని అన్నారు.నందమూరి తారకరామారావు ఆశయల్లో ఒకటైన పేదవాడికి పట్టెడు కూడు పెట్టాలన్న ఆలోచనను చంద్రబాబు కొనసాగిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక జగన్మోహన్ రెడ్డిలా కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడబోరని, ప్రజలు ఇచ్చిన అతి పెద్ద ఘన విజయాన్ని బాధ్యతగా భావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిన పెట్టే పనిలో మాత్రమే ఉంటారని అన్నారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చంద్రబాబు చేపడుతారని అన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలను మాత్రమే అమలు చేసి పన్నులు, ధరల రూపేణ దోపిడీకి పాల్పడితే ప్రజలు ఏ విధంగా చీకొడతారో ఎన్నికల్లో చూసామన్నారు. చంద్రబాబు నాయుడు మాత్రం ఆంధ్రప్రదేశ్లో ఉన్న వనరుల వినియోగించి సంపద సృష్టిస్తారని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో చోటు సంపాదించుకున్న ఆత్మీయ మిత్రులు కందుల దుర్గేష్ కి, కేంద్ర మంత్రివర్గంలో చోటు సంపాదించుకున్న దివంగత నేత కింజరాపు ఎర్రంనాయుడు కుమారుడు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు గన్ని కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది గనుక ఎలాంటి పదవులు ఆశిస్తున్నారని మీడియా మిత్రుడు అడిగిన ప్రశ్నకు గన్ని సమాధానమిస్తూ పదవుల కోసం తాను ఏనాడు ఎవరిని అడగలేదని పార్టీకి తాను చేసిన సేవలు గుర్తిస్తే ఆ పదవులే తన దగ్గరకు వస్తాయని సమాధానం ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాశీ నవీన్ కుమార్, రాచపల్లి ప్రసాద్, శెట్టి జగదీష్, జక్కంపూడి అర్జున్, సంసాని ప్రసాద్, మళ్ళ వెంకటరాజు, సింహాద్రి కోటిలింగేశ్వరరావు, సింహాద్రి సతీష్, వానపల్లి శ్రీనివాసరావు, ఆదారి లక్ష్మణరావు,ఎం పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం తెలిసిన న్యాయవాదులు ప్రజలకు అబద్దం చెప్పరాదు

### యాక్ట్ రద్దు పరిశీలనలో ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల కృషి మరువలేనిది

### చంద్రబాబు సంతకం చేస్తే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు అవుతుందా..! : మేడా శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జగన్ సర్కార్ ప్రవేశ పెట్టిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చంద్రబాబు సంతకం చేస్తే రద్దు కాబడటం అసాధ్యం అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ నేడొక ప్రకటన ద్వారా ఆక్షేపణ వ్యక్త పరిచారు. ఈ యాక్ట్ కేంద్ర ప్రభుత్వం సిఫార్సు మేరకు జగన్ సర్కార్ అత్యుత్సాహం కనపరచి ఈ నల్ల చట్టానికి ఆమోద ముద్ర వేసిందని , అందుకు భారత రాష్ట్రపతి ఆమోద ముద్ర కూడా లభించిందని ఆయన గుర్తు చేసారు. ప్రస్తుత ముఖ్యమంత్రి సంతకం చేయటంతో ఈ నల్ల చట్టం రద్దు కాదు అని సంబరాలు చేసుకుంటున్న న్యాయవాదులకు తెలియనిది కాదని . రాజకీయ అబద్దాలను న్యాయ నిష్టాతులుగా ప్రాచుర్యంలో వున్నట్టు వంటి ఈ అతి కొద్ది మంది న్యాయవాదులుకు తెలియదనుకోవటం బాదాకారం అని ఆయన ఆవేదన చెందారు. యాక్ట్ రద్దుకు చంద్రబాబు సంతకం చేసినప్పటికి ఈ నల్ల చట్టం రద్దు కాదని , ప్రజల ఆస్తులకు భద్రత కల్పించలేని ఈ చట్టం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఆగ్రహానికి గురైందని , విధులును సైతం వదులుకుని రోజులు తరభడి ఆంధ్రప్రదేశ్ లోగల న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల నందు నిరసన దీక్షలు చేపట్టారని, కొన్ని న్యాయవాద సంఘాలు , న్యాయవాదులు సైతం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం లో ప్రజా ప్రయోజన వాజ్యాలు దాఖలు చేసారని , ఈ నల్ల చట్టాన్ని రద్దు చేయమని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా) సైతం హై కోర్టు లో వాజ్యం దాఖలు చేసి ప్రజల పక్షాన వాదనలు వినిపించిన వైనం ఎనలేని ప్రజల ఆశీస్సులను దక్కించుకుందని ఆయన అన్నారు. ఈ నల్ల చట్టం ఆమోదం పొందుతున్న సమయంలో ప్రధాన రాజకీయ పక్షాలన్ని నిమ్మకు నేరెత్తి నట్లు వ్యవహారించాయని, ఎన్నికల్లో ప్రత్యేక్ష రాజకీయ పార్టీని ఎదుర్కొనే దిశగా ప్రజల ఆస్తులకు ప్రమాదం అయిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేస్తాం అని బారిగా ప్రచారాన్ని పోంది ఎన్నికల్లో విజయం సాధించారని , ఇచ్చిన ఒగ్దానం ప్రకారం చంద్రబాబు ఈ నల్ల చట్టం రద్దుకు అంగీకరిస్తు సంతకం చేయటం పట్ల చంద్రబాబుకు అభినందనలు తెలియచేస్తున్నామని, ముందుగా ఆంధ్రప్రదేశ్ న్యాయవాదులకు,వారి త్యాగాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ,ఈ మధ్య కొన్ని న్యాయవాద సంఘాల ప్రతినిధులు ఇందుకు త్యాగాలు చేసిన న్యాయవాదుల కృషిని, మరిచిపోయి ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి భజన చేస్తున్నారని,ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు కు సంబంధించి ముమ్మాటికి మొదటిగా న్యాయవాదుల కృషి అని మరువరాదని ఆయన పేర్కొన్నారు . ఈ నల్ల చట్టం కై ముందుగా అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్స్ పంపిన తదుపరి రాష్ట్రపతి ఆమోద ముద్ర లభించిన తరువాతనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు అయ్యి నట్టు బావించాలని , ఈ నల్ల చట్టం రద్దుకు సంబందించి హై కోర్టులో నేటికి "పిల్స్" కొనసాగుతున్నాయని , చంద్రబాబు చేసిన సంతకం చట్టం రద్దుకు ముఖ్యమంత్రి హోదాలో అంగీకరించినట్లు మాత్రమే నని , చట్టం రద్దు కాబడింది అనే ప్రచారాల్లో ఏ మాత్రం నిజం లేదని ,ఈ చట్టం రద్దు కోసం రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ కృషి వెల కట్టలేనిదని, చట్టం రద్దుకు చంద్రబాబు చేసిన సంతకం ఆంధ్ర రాష్ట్ర ప్రజల విజయం గాను, న్యాయవాదుల త్యాగాలకు కీర్తిగాను చరిత్రలో నిలిచిపోతుందని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ వారి సేవలను కొనియాడారు .

## పూర్తిగా సహకరిస్తాం

అభివృద్ధికి ప్రతిపక్షంగా పూర్తిగా సహకరిస్తామన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని,అయితే కక్ష సాధింపు విధానాలు సరికాదన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద శిలాఫలకాలను ధ్వంసం చేయడం సరైనది కాదన్నారు. శిలాఫలకమే అయినప్పటికీ ప్రజా ధనాన్ని నాశనం చేయడం సరికాదన్నారు.అయితే ఈ చర్యను సరిచేస్తూ ఆదిరెడ్డి అప్పారావు అక్కడ శిలాఫలకాన్ని పునరుద్ధరించడాన్ని స్వాగతిస్తున్నామ న్నారు. ఆదిరెడ్డి అప్పారావు ఏవిధంగా తమ కార్యకర్తలను నడిపిస్తారో, అదే విధంగా తమ నాయకులు మార్గాని నాగేశ్వరరావు కూడా కార్యకర్తలను క్రమశిక్షణలో నడిపిస్తారన్నారు.మోరంపూడి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం కొరకు ఎంపి మార్గాని భరత్ చూపిన చొరవ, కృషిని ఎవరూ కొట్టి పారేయలేదమన్నారు. గత టిడిపి హయాంలో ఫ్లైఓవర్‌కు సంబంధించి పేపర్ వర్క్ జరిగి ఉండవచ్చని, భరత్ రామ్ కృషితో 80శాతం వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో మంజూరైన ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం వెనక్కి పోతే తిరిగి మంజూరు చేయడానికి భరత్ రామ్ కృషి చేయడం ప్రజలందరికీ తెలిసినదే అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు ఫాక్షనిస్ట్ అని, రౌడీ అని ప్రచారం చేశారని, అయితే ఆయన అధికారంలోకి వచ్చాక తనలోని కోపం నరం తెగిపోయిందని ప్రకటించి, ఎటువంటి రాజకీయ కక్షలకు దిగలేదని గుర్తు చేస్తూ ఈ విషయంలో రాజకీయాలలో ఎవరైనా వైఎస్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వ్యక్తిగత ఆరోపణలు, దూషణలు పక్కన పెట్టి నగరంలో ఆరోగ్యకరమైన రాజకీయాలకు తెరలేపాలని సూచించారు. రాజకీయాల్లో ప్రతిపక్షాలే తప్ప శత్రువులు ఉండరన్నది గుర్తెరగాలి అన్నారు. తమ పార్టీ ఘోరమైన ఓటమికి కారణాలను విశ్లేషించుకుంటున్నామన్నారు. కార్యకర్తలను దూరం పెట్టడం కారణంగానే ఈ ఓటమిగా భావిస్తున్నామన్నారు. ఇంకా లోతుగా విశ్లేషణ చేసుకుంటామని, ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తామన్నారు. ఐపాక్ సిబ్బంది జీతాలు ఇస్తేనే గానీ పనిచేయరని, అయితే కార్యకర్త జెండా కోసమే పనిచేస్తారన్నారు. అలాంటి కార్యకర్తను విస్మరించడంపట్ల క్షమాపణ కోరుతున్నామన్నారు. పార్టీని తిరిగి గాడిలో పెట్టేందుకు అన్ని విధాల కార్యకర్తలకు అందుబాటులో ఉండి పనిచేస్తామన్నారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసుకుని విజయం దిశగా నడిపించడానికి పూర్తిస్థాయిలో పార్టీకి పనిచేస్తామన్నారు. ఆదిరెడ్డి కుటుంబం అరెస్ట్ వెనుక మార్గాని భరత్ రామ్ లేరన్నారు. భరత్ రామ్‌పై కేసులు పెట్టి అరెస్ట్ చేయడానికి ఆయనేమి తప్పులు చేయలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సీనియర్ నాయకులు నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వాన్ని వదులుకొని, సంక్షోభ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఓట్లు వేసినప్పటికీ సీట్లు రాలేదన్నారు.ఇవిఎంల ట్యాంపరింగ్ గురించి గత ఎన్నికలు తర్వాత చంద్రబాబు మాట్లాడారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు ఏ మేరకు అమలు చేస్తారో ఆరునెలలు, ఏడాదిలోగా ప్రజలకే తెలుస్తుందన్నారు. తాటికాయ తీసుకుని, ఈతకాయి ఇవ్వడం చంద్రబాబు నైజం అన్నారు. కూటమి కట్టి విజయపథంలో తీసుకువెళ్లిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని, సంక్షేమ పథకాలు అమలుతో పాటు, కక్షపూరిత రాజకీయాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పవన్ కళ్యాణ్‌పైనే ఉందన్నారు. రాజానగరంలో రాజా, సిటీలో భరత్ రామ్, అనపర్తిలో సాంప్రదాయ బద్ధంగా గెలిచే సీట్లను ఓడిపోవడం అనుమానాలు రేకెత్తిస్తున్నాయన్నారు. మేము వేసిన ఓట్లు ఎక్కడికి పోయాయని ప్రజలే అడుగుతున్నారని గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు పోలు విజయలక్ష్మి, సంకిస భవానీ ప్రియ, పితాని లక్ష్మి కుమారి,కడలి వెంకటేశ్వరావు, పెంకే సురేష్, ఎన్.వి శ్రీనివాస్,బిల్డర్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## మధ్యంత బెయిల్

ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఉద్దేశపూర్వకంగా మాజీ సీఎం యడియూరప్పపై చర్యలు తీసుకోవలసిన అవసరం లేదని కోర్టు చెప్పింది. నెటిజన్?కు రష్మిక అదిరిపోయే రిప్లై తదుపరి విచారణ జరిగే వరకు బీఎస్ యడ్యూరప్పను అరెస్ట్ చేయరాదని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణ దీక్షిత్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సీఐడీ అధికారుల అరెస్టు భయం నుంచి కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్పకు తాత్కాలికంగా రిలీఫ్ అయ్యారు. జూన్ 17వ తేదీన సీఐడీ అధికారుల ముందు హాజరుకావాలని మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్పను ఆదేశించిన కోర్టు విచారణను రెండు వారాల పాటు వాయిదా వేసింది. మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్ప తరపున సీనియర్ న్యాయవాది సీవీ. నాగేష్ వాదించారు. మాజీ సీఎం యడియూరప్పపై నమోదు అయిన ఒక కేసును రద్దు చేయాలని, మరొక కేసులో ముందస్తు బెయిల్ మంజూరు కోసం దరఖాస్తు దాఖలైంది. ఈ కేసులో ఫిర్యాదుదారుకు బ్లాక్ మెయిల్ చేయడమే పని అని, ఈ కేసులో బాధితురాలి తల్లి ఫిర్యాదు చేసిందని, ఇతరులపై కేసులు పెట్టడమే ఆమె వృత్తి అని, ఇప్పటివరకు ఆ మహిళ ఇతరుల మీద దాదాపు 53 కేసులు పెట్టిందని, ఇక్కడ వాస్తవాలు చెప్పాలి అని మాజీ సీఎం యడియూరప్ప న్యాయవాది కోర్టుకు చెప్పారు. %ళావీ వీశీఆ ఖీఅతీర్ ఖీశీతీవఅస్త్రఅ ఎశీబతీ%.. ఈసారి %+7 ాబఎఎ్‌%కి అతిథిగా %ళావీ చీుతీవఅఎతీు వీశీఆ ఎ ాఅవఆఅఎఆఖు ఎవశ్రీబస్త్రబ% 2024 ఫిబ్రవరి 2వ తేదీన 17 ఏళ్ల బాలికపై మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్ప లైంగిక వేధింపులకు పాల్పడ్డారని మార్చి 14వ తేదీన సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం బీఎస్ యడ్యూరప్ప కూడా సీఐడీ అధికారుల విచారణకు హాజరయ్యారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదైన మూడు నెలల తర్వాత కేసు ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి జూన్ 12వ తేదీన విచారణకు హాజరు కావాలని సీఐడీ అధికారులు జూన్ 11వ తేదీన మాజీ సీఎం బీఎస్ యడియూరప్పకు నోటీసులు ఇచ్చారు.

## రేవంత్‌కు ప్రాణసంకటం !

చేయడం లేదు. ఏపీ లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన కొన్ని గంటల్లోనే ఐదు హామీలపై సంతకం పెట్టారు. చంద్రబాబు నాయుడు వృద్ధాప్య పెన్షన్లను 2 వేల నుంచి 4 వేలు పెంపు చేస్తూ సంతకం పెట్టారు. తెలంగాణలో వృద్ధాప్య పెన్షన్లు 4 వేలు చేస్తా అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు అయింది. ఏపీ ఆర్థిక సంక్షోభంలో ఉన్న, ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేరుస్తున్నారు. చంద్రబాబు నాయుడు గత పెన్షన్ కలిపి 7 వేలు ఇస్తున్నారు' అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. %ూశ్రీంశీ =ఖుం% – ప్రచండ ఎండల ఎల్ నినో పోయి.. వణికించే లా నినో వస్తోంది.. తెలంగాణలో ఆరు నెలల అదనపు పెన్షన్ రూ.2 వేల చొప్పున కలిపి మొత్తం వృద్ధులకు 12 వేలు పెన్షన్ ఇవ్వాలని మహేశ్వర్ రెడ్డి రేవంత్ ను డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో 1 తరగతి నుంచి 10 తరగతి వరకు పంపిణీ చేసే పుస్తకాలు విద్యార్థులకు ఇచ్చి మళ్ళీ తీసుకున్నారని. దీనివల్ల రాష్ట్ర ఖజానా పై భారం పడుతుందని, కేసీఆర్ బొమ్మ ఉందని ఇచ్చిన పుస్తకాలు తీసుకోవద్దని అన్నారు. పుస్తకాల పై జాతీయ గీతం ఉందని తెలిసింది దాన్ని తీసేయడం మంచి పద్ధతి కాదని, ఏపీ లో గత ముఖ్యమంత్రి బొమ్మ ఉన్నా కూడా చంద్రబాబు పుస్తకాలు పిల్లలకు పంపిణీ చేయాలని ఆదేశించారని గుర్తుచేశారు. ఏపీలో ప్రభుత్వం కొలువు దీరడంతో అక్కడికి ఇక్కడికి పోలికలు ప్రారంభం కావడంతో రేవంత్ కు ఇరకాటం తప్పదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

## తల్లి మాటే వేదవాక్కు

శాఖ నిలుస్తుంది. రానున్న రోజుల్లో ఈ శాఖను పెద్ద ఎత్తున విస్తరించే వీలున్న సంగతి తెలిసిందే. విమాన ఛార్జీలను అందుబాటు ధరల్లోకి తీసుకురావటమే తన ముందున్న లక్ష్యంగా రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలి

**పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా జూన్ నెలాఖరు లోపు సాగునీరు అందించాలి. పుష్కర ఎత్తిపోతలు, సూరంపాలెం, ముసురుమిల్లి ఎత్తి పోతల పథకాల్లో సమస్యలను చక్కదిద్దాలి. మరమ్మత్తులు ,సిల్ట్ పనులకు, లైనింగ్ పనులకు సంబంధించి ప్రతిపాదనలను సిద్దం చేయాలి.ఇరిగేషన్ ఎత్తిపోతల పథకాల మరమ్మత్తుల విషయంలో అలసత్వం వద్దు.తొర్రిగడ్డ కాలువ మూలంగా ముంపు బారిన పడుతున్న 25 వేల ఎకరాలను కాపాడుకోవడానికి బొబ్బిల్లంక పంపింగ్ స్కీం పనులను వేగవంతం చేయాలి. గాదరాడ వద్ద 31.10 కోట్ల నిధులతో కొత్త ఎత్తి పోతల పథకం సాధించేందుకు కృషి నియోజకవర్గంలో ప్రతీ రైతుకు న్యాయం చేసేలా ఇరిగేషన్ అధికారులు సహకారం అందించాలి. పుష్కర ఎత్తిపోతలు, సూరంపాలెం, ముసురుమిల్లి ప్రాజెక్టు, తొర్రిగడ్డ, చాగల్నాడు ఎత్తి పోతల పథకాలు, పాత వెంకట నగరం పంపింగ్ స్కీం, మైనర్ ఇరిగేషన్ చెరువులు, గోదావరి ఏటిగట్టులపై ఇరిగేషన్ అధికారులతో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష.**






**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
రాజానగరం నియోజకవర్గంలో ప్రతీ రైతుకు, ప్రతీ ఎకరానికి సకాలంలో సాగు నీరు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఈ నెలాఖారు లోపు రైతులకు సాగునీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల సమీక్ష నిర్వహించారు. పుష్కర ఎత్తిపోతలు, సూరంపాలెం, ముసురుమిల్లి ప్రాజెక్టు, తొర్రిగడ్డ పంప్ హౌస్, చాగల్నాడు పంప్ హౌస్, పాత వెంకట నగరం, మైనర్ ఇరిగేషన్ %-% చెరువులు, గోదావరి ఏటిగట్టులపై అధికారులతో ఎమ్మెల్యే బత్తుల సమీక్షించి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తగు సూచనలు చేసారు.రాజానగరం నియోజకవర్గానికి కీలకమైన పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని రైతులకు అందించడమే లక్ష్యంగా అధికారులు సన్నద్ధం కావాలన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మరమ్మత్తులు ఇతరత్రా సమస్యలు ఉంటె వాటిని తన దృష్టికి 10 రోజుల్లో తీసుకురావాలని అన్నారు. ఈ సందర్బంగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎడమ ప్రధాన కాలువ డివిజన్ ఎస్ ఈ ఏసుబాబు మాట్లాడుతూ పుష్కర ఎత్తిపోతల పథకంతో పాటు ముసురుమిల్లి, సూరంపాలెం, పురుషోత్తపట్నం పంపింగ్ స్కీం లకు సంబంధించి సమస్యలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. రాజానగరం నియోజకవర్గానికి సంబంధించి ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల ప్రస్తుత స్తితిగతులు, సమస్యలు, మరమ్మత్తులకు సంబంధించి సమగ్ర నివేదికను తయారుచేసి తనకు అందించాలని అన్నారు. వీటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని..నిధులను మంజూరు చేయించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అందుకు అవసరం అయిన అంచనాలతో కూడిన ప్రతిపాదనలను సాధ్యమైనంత త్వరగా తనకు అందించాలని అన్నారు. ఎత్తిపోతల పథకాలకు సంబంధించి మరమ్మత్తులను తక్షణం చేపట్టాలని, కాలువల పూడిక తీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు న్యాయం చేసే విషయంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేసారు సత్వరం తొర్రిగడ్డ పంప్ హౌస్, చాగల్నాడు పంప్ హౌస్, పాత వెంకట నగరం, మైనర్ ఇరిగేషన్ %-% చెరువులు, గోదావరి ఏటిగట్టులకు సంబంధించి కాలువలలో తాత్కాలిక పూడిక తీత పనులను చేపట్టాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో వరదల బారిన పడి పంటలు నష్టపోకుండా అవసరమైన చర్యలు ఇప్పటినుంచే తీసుకోవాలని అన్నారు. వరదల బారిన పడి ఏ ఒక్క రైతు నష్టపోకూడదు అని అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో పలు ఇరిగేషన్ పనులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న పరిస్తితులను ఎమ్మెల్యే బత్తులకు అధికారులు తెలియజేసారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ యస్ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరిలో 20 వేల క్యూసెక్కుల నీరు చేరినప్పుడు ఏ పంపింగ్ స్కీం నుండి అయినా రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు..ప్రస్తుతం 8 వేల క్యూసెక్కులు మాత్రమే గోదావరిలో నీరు ఉందని తెలిపారు. గోదావరి లోకి 20 వేల క్యూసెక్కుల నీరు చేరిన వెంటనే రైతులకు సాగు నీరు అందించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు సాగునీరు అందించడంలో ఏ మాత్రం అలసత్వం వహించవద్దని ఎమ్మెల్యే బత్తుల ఆదేశించారు. తొర్రిగడ్డ డ్రైన్ మూలంగా ముంపునకు గురి అవుతున్న సుమారు 25 వేల ఎకరాల సాగు భూమిని వరద ముంపు నుండి కాపాడడానికి బొబ్బిల్లంక లిఫ్ట్ స్కీం ఉపయోగపడుతుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. అందుకు గాను 90 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అధికారులు చెప్పగా ఈ 90 కోట్ల రూపాయల నిధులను సాధించడానికి కృషి చేస్తానని బత్తుల పేర్కొన్నారు. ఇందుకు అవసరం అయిన కొత్త జి వో ను ప్రభుత్వం జారీ చేసేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు. జివో తో పాటు టెండర్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి అయ్యేలా రాష్ట్ర ఇంజనీర్ ఇన్ చీఫ్ తో మాట్లాడతానని ఎమ్మెల్యే బత్తుల అన్నారు. తొర్రిగడ్డ పంప్ హౌస్, చాగల్నాడు పంప్ హౌస్, పాత వెంకట నగరం, మైనర్ ఇరిగేషన్ %-% చెరువులు, గోదావరి ఏటిగట్టులపై మరమ్మత్తులను జాప్యం లేకుండా సత్వరం చేపట్టి పూర్తి చేయాలనీ ఎమ్మెల్యే బత్తుల ఆదేశించారు.కాటవరం ఎత్తిపోతల పథకం ద్వారా ప్రస్తుతం 1200 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని ఎకరాకు 500 రూపాయలు చొప్పున రైతులు నిర్వహణ భారాన్ని భరిస్తున్నారని అన్నారు. రైతులపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా 2815 ఎకరాలకు సాగునీరు అందించాలంటే 23.34 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ( ఏపీ ఎస్ఐడిసి) అధికారులు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ రైతులపై భారం లేకుండా ఇందుకు అవసరమైన 23.34 కోట్ల రూపాయలు నిధులను సాధించేందుకు రాష్ట్ర ఇరిగేషన్ కార్యాలయ ఉన్నతాధికారులతో మాట్లాడతానని అన్నారు.పోలవరం ఎడమ కాలువపై గాదరాడ వద్ద 31.10 కోట్ల రూపాయలతో కొత్త ఎత్తిపోతల పథకం నిర్మించడానికి అవసరమైన హైడ్రోలోజికల్ క్లియరెన్స్ అనుమతులు తీసుకోవాల్సి ఉందని అధికారులు తెలిపారు. గాదరాడ ఎత్తిపోతల పథకం మంజూరు కోసం ఈ అనుమతులను సాధించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే బత్తుల అన్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా గాదరాడ చుట్టుపక్కల ఉన్న సుమారు 2961 ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. వీటిలో కణుపూరు (1184 ఎకరాలు), నర్సాపురం (520 ఎకరాలు), గాదరాడ(1257 ఎకరాలు) గ్రామాలకు సాగునీరు అందించవచ్చని అధికారులు తెలిపారు. ఇందుకు గాను 31.10 కోట్ల రూపాయలు నిధులు అవసరం అవుతాయని అధికారులు తెలియజేయగా ఈ నిధులను సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల పేర్కొన్నారు.పాత వెంకటనగరం పంప్ హౌస్ ద్వారా 24 గంటలు రైతులకు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల సూచించారు. ఈ పంపింగ్ స్కీం ద్వారా వెంకట నగరం, తొర్రేడు కాలువ, గాడాల కాలువకు నీరు అందేలా చూడాలన్నారు..పాత వెంకటనగరం పంప్ హౌస్ కి సంబంధించి ప్రస్తుతం 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు తెలియజేసారు. డెడికేటెడ్ పవర్ సిస్టం ద్వారా 24/7 విద్యుత్ సరఫరా అందేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే బత్తుల ఆదేశించారు.ఇరిగేషన్ పనులకు కావాల్సిన నిధులను సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఇరిగేషన్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను అని ఎమ్మెల్యే బత్తుల అధికారులతో అన్నారు.ఈ సమీక్షలో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎడమ ప్రధాన కాలువ డివిజన్ ఎస్ ఈ ఏసుబాబు, సూరంపాలెం ఈఈ శ్రీనివాస్, ధవళేశ్వరం-1ఈఈ పివివిఎస్ఎస్ రాజారావు, ధవళేశ్వరం-2 ఈఈ ఎన్.పి.రాజేశ్వరావు, ఈఈ కాశీ విశ్వేశ్వరరావు ,డిఈఈ యు.రమేష్, ఎఈ శివ ప్రసాద్ , ఎఈ ప్రసన్న కుమార్, ఏపిఎస్.ఐడిసి ఈఈ కె.విజయ భాస్కర్ రెడ్డి, డి ఈ దుర్గ గురవయ్య, ఎఈ సురేంద్ర పాల్గొన్నారు..

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఐదు హామీలు అమలు

**- మొదటి సంతకంతోనే చేసి చూపిన సిఎం చంద్రబాబు**
**- రాష్ట్ర సంక్షేమాభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం.**
**- ఎటపాక వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :**
ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మొదటి సంతకంతోనే ఎన్నికల ఐదు హామీలను నెరవేర్చిన ఘనత సిఎం నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఎటపాక వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు అన్నారు. ఎటపాక మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టిడిపి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందని , అందులో భాగంగానే ఎన్నికల ప్రచారంలో నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలలో మొదటిగా నిరుద్యోగ యువతను ఆదుకునే విధంగా మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేసి 16 వేలకు పైగా ఉద్యోగాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడం అంటే నాడు - నేడు పేరుతో భవనాలకు రంగులు వేసి జగన్ సర్కార్ లా దోచుకోవడం కాదని , వారికి అవసరమైన ఉపాధ్యాయులను నియమించడమని వివరించారు. అలాగే ప్రజల ఆస్తులు దోచుకోవడానికి జగన్ వేసిన పక్కా ప్లాన్ అయిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తూ రెండో సంతకం చేయడం సిఎం చంద్రబాబు నాయుడు ప్రజల ఆస్తులను కాపాడటమేనని తెలిపారు. రూ.3 వేల పెన్షన్ ఇస్తానని అవ్వాతాతలను మోసం చేసి వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్ళు సమయం తీసుకున్న జగన్ పాలన కాదని , ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను 4 వేలు చేస్తూ మూడో సంతకం చేశారని అన్నారు. హామీ ఇచ్చిన మేరకు ఏప్రిల్ నెల నుండి వెయ్యి రూపాయలు చొప్పున పెంచి వచ్చే జూలై నెలలో ఫించన్ 4 వేలతో 3 వేలు కలిపి రూ.7 వేలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని గుర్తుచేశారు. 2019లో అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్ లను రద్దు చేసి పేదోడి కడుపు మీద కొట్టి జగన్ వారి ఉసురు పోసుకున్నారని , మరలా పేదలకు రూ.5 లకే కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరణ చేస్తూ నాలుగో సంతకం చేసి చంద్రబాబు పేదల పాలిట దేవుడయ్యాడని తెలిపారు. స్కిల్ సెన్సెస్ పై ఐదవ సంతకం చేసి దానికి అనుగుణంగా పరిశ్రమలు తెచ్చేందుకు పాటుపడుతున్నారని అన్నారు. జగన్ పాలనతో అయిదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దాన్ని చక్కదిద్దేందుకు అహర్నిశలు కష్టపడాల్సిన భాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు వివరించారు. మోసాలు , అవినీతి , అక్రమాలతో ఐదేళ్ల పాలనతో జగన్ పై విసుగెత్తిపోయిన ప్రజలు వైసీపీని పాతాళానికి తొక్కారని దానికి నిదర్శనమే ఈ ఎన్నికల ఫలితాలని అన్నారు. గత ఐదేళ్లలో రంపచోడవరం నియోజకవర్గంలో ఇసుక , మట్టి దోపిడీ , అవినీతి అరాచకాలు , భూకబ్జాలు పేట్రేగిపోయాయని , ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి రవాణా జరుగుతుందని , దాన్ని అరికట్టాలన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో చరిత్రలో లేని విధంగా భారీ మెజారిటీని ప్రజానీకం అందించిందని అందుకు తగ్గట్టుగా నీతివంతమైన ప్రజాపాలన పేద ప్రజలందరికీ చంద్రబాబు సారథ్యంలో అందుతుందని ఎటపాక వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు ఆశాభావం వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాల్గవసారి ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడుకు , ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పవన్ కళ్యాణ్ , నారా లోకేష్ బాబుకు అలాగే నూతన మంత్రివర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై హర్షం న్యాయవాది కృష్ణారెడ్డి



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
వైసీపీ ప్రభుత్వంలో రైతుల పాలిట ఉరితాడుగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను సీఎం చంద్రబాబు రద్దు చేయడం పట్ల థాంక్యూ సీఎం అంటూ ప్రముఖ న్యాయవాది కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రమణయ్యపేట ఆంజనేయ నగర్ లో తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు అనుకూలంగా లేని గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తీసుకుని వస్తే మొట్టమొదటిసారిగా కర్నూలు జిల్లా నుండి న్యాయవాదులు దీనిని వ్యతిరేకించడం జరిగిందని, ఇది ప్రజలను రక్షించే చట్టం కాదని ప్రజలను భక్షించే చట్టమని తమ భూములు తమకు తెలియకుండానే వేరొకరి చేతికి వెళ్లిపోతాయని భూ యజమానులు ఆందోళనకు గురయ్యారు. అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడును కలవడం జరిగిందని, ఈ చట్టాలు అధికారంలోకి రాగానే రద్దు చేయాలని కోరగా నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు మొదటి సంతకం ద్వారా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కాకినాడ బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ న్యాయవాది పివి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తన కార్యాలయంలో మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు.

## ఏపీ కొత్త మంత్రుల జాబితాలో మహిళలకు పెద్దపీట

**మహిళల పట్ల చిత్తశుద్ధిగా వ్యవహరించే కూటమి ప్రభుత్వం**
**మహిళా పక్షపాతి అని మరోసారి రుజువైంది**
**డాక్టర్ రాయవరపు సత్యభామ.**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:**
కాకినాడ జిల్లా కాకినాడ లో ప్రజలు సంబరాలు. ఏపీ లో కూటమి ప్రభుత్వం అధికారము ఏర్పాటుకి కీ రోల్ గా జనసేన పార్టీ అధ్యక్షుడు కూటమి ప్రభుత్వం మంత్రి త్వశాఖలలో భాగంగా కొణిదెల పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం ,పంచాయతీ రాజ్ ,గ్రామీణ అభివృద్ధి అటవీ పర్యావరణం,సైన్స్ టెక్నాలజీ మంత్రి గా ప్రకటించడం ఆనందదాయకమని, ఏపీ లో కూటమి ప్రభుత్వం మంత్రిత్వశాఖలో మహిళలకు పెద్ద పీట మహిళల పట్ల చిత్తశుద్ధిగా వ్యవహరించే కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి ,హెూం మంత్రి గా వంగలపూడి అనితకు, ఎస్ సవిత కు బీసీ సంక్షేమం మరియు హ్యాండ్లూమ్స్ ఇవ్వడం పట్ల హర్షినియమని అదేవిధంగా మార్పు దిశగా సంక్షేమ పాలన ఇవ్వాలని ప్రజలు కూటమి ప్రభుత్వానికి మంచి విజయాన్ని అందించిన ఘనత. అని డాక్టర్ రాయవరపు సత్యభామ కూటమి మహిళా నాయకురాలు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

## బండారు సత్యానంద రావు బండారు శ్రీనివాస్ లను శాలువా పూల మాలతో సత్కరించిన కొత్తపేట జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు




**కొత్తపేట జూన్ 14. విశ్వం వాయిస్ న్యూస్:**
యన్ డి ఎ కూటమిలో భాగంగా అత్యధిక మెజార్టీ తో కొత్తపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరపున విజయాన్ని కైవసం చేసుకున్న బండారు సత్యానంద రావు ని మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ని ది.కొత్తపేట జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు దుశాలువా పూల మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపారు

**మంచి మెజార్టీలతో కూటమి అభ్యర్థులను గెలిపించారు**
**జగన్ సహా దోపిడీ చేసిన అధికారులకు శిక్ష పడాల్సిందే**
**మంత్రి పదవి రాలేదన్న బాధ లేదు**
**పదవి ఉన్నా లేకున్నా పనిచేయడమే లక్ష్యం**
**రూరల్ శాసన సభ్యులు గోరంట్ల**



**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ న్యూస్:** గడిచిన ఐదేళ్లుగా రాక్షసంగా పాలన సాగించిన జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపి, మంచి మెజార్టీలతో కూటమి అభ్యర్థులను గెలిపించి కూటమికి అనూహ్య మెజార్టీ అందించారని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆనందం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేసారు. వాసిరెడ్డి రాంబాబు, పిన్నింటి రవిశంకర్, యార్లగడ్డ శేఖర్ తదితరులతో కల్సి గోరంట్ల తన నివాసంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాశనం చేశారని, నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేశారని, ఆర్ధిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి చర్యలతో తెలుగు జాతి తీవ్రంగా నష్టపోయిందని, ఇప్పుడు రాష్ట్రాన్ని బాగుచేయాల్సిన అవసరం ఉందని గోరంట్ల అభిప్రాయపడ్డారు. ఆ బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్నారని అన్నారు. సీఎంగా బాధ్యతలు తీసుకుంటూనే చంద్రబాబు పనులు ప్రారంభించారని చెప్పారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబు మాట తప్పలేదు, మడమ తిప్పలేదు తొలి సంతకం తోనే ఎన్నికల హామీలు నెరవేర్చారు' ని గోరంట్ల పేర్కొన్నారు. 16వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి తొలిసంతకం చేసారని అన్నారు. పింఛన్ పథకాన్ని ఎన్టీఆర్ భరోసాగా మారుస్తూ, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, ట్రాన్స్ జెండర్లు వంటి వారికి వర్తింపజేసారని అన్నారు. రూ.3 వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4 వేలు చేస్తూ జీవో నెంబర్ 43 ఇచ్చారని ఆయన చెప్పారు. దివ్యాంగుల పెన్షన్ అయితే రూ.3 వేల నుంచి ఏకంగా రూ.6 వేలకు పెంచిందని, . పూర్తిస్థాయి దివ్యాంగుల పెన్షన్‌ను రూ.5 వేల నుంచి రూ.15వేలకు పెరిగిందని, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడేవారికి రూ.10వేలు పెన్షన్ అందించనుందని ఆయన వివరించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసారని అలాగే నైపుణ్య గణన ఫైలుపై సంతకం చేసారని, అన్న కాంటీన్ ల పునరుద్ధరిస్తూ ఫైలుపై సంతకం చేసారని ఆయన వివరించారు. 42ఏళ్ల తన అనుభవానికి మంత్రి పదవి వస్తుందని ఆశించానని.. అయితే సమీకరణాల కారణంగా మంత్రి పదవి రాలేదని గోరంట్ల ఒక ప్రశ్నకు సమాధానంగా చెబుతూ మంత్రి పదవి రాలేదన్న అసంతృప్తి తనకు లేదని స్పష్టం చేసారు. నాలుగుసార్లు రాజమండ్రి సిటీ నుంచి మూడుసార్లు రూరల్ నియోజక వర్గం నుంచి ప్రజలు తనను గెలిపించారని ఆయన పేర్కొంటూ ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో తొలి గెలుపు తనదేనని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా ఉండి ఎన్నో పనులు చేశానని ఆయన గుర్తుచేస్తూ,పదవులతో సంబంధం లేకుండా పని చేసుకుపోవడమే తన లక్ష్యమని స్పష్టంచేసారు. తండ్రిని అడ్డుపెట్టుకుని దోచింది చాలక గడిచిన ఐదేళ్లల్లో జగన్ చాలా దోచేసాడని గోరంట్ల పేర్కొంటూ జగన్ తో సహా దోపిడీ చేసిన అధికారులను శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం విచారణ జరిపి కఠిన శిక్షలు వేయాలన్నారు. తమ పార్టీ నేతలను కొందరు పోలీసు అధికారులు వేధించారని, ఇక రెవెన్యూ అధికారులు అయితే కబ్జాలకు ఊతమిచ్చారని ఆయన వాపోయారు. ఇలాంటి అధికారులకు తగిన శిక్ష పడాలన్నారు. తెలుగుదేశం పార్టీ రూరల్ నాయకులు వాసిరెడ్డి రాంబాబు, యార్లగడ్డ శేఖర్, రొంపిచర్ల ఆంథోనీ, తదితర రూరల్ పెద్దలు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు
## ఫోటోకు పాలాభిషేకం



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్ :** టీడీపీ కార్యాలయంలో నిరోద్యోగ యువతి యువకులు మొదటి సంతకం 1600ఉద్యోగాలు తో కూడిన డీఎస్సీ నోటిఫికేషన్‌పై పెట్టడంతో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఫోటోకు పాల అభిషేకం చేశారు.బంధం రాజు, శ్యామల వినోద్, రవ్వ సునీత, సోయం రవి,పులి బొజ్జి ఆద్వర్యం లో పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు, నరసింహరావు, ముత్తయ్య, శంకర్, రామరావు, వి.అర్.పురం మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాస్, ఏటపాక క్లస్టర్ ఇంచార్జ్ మచినేని రాజేష్ తదితులు పాల్గొన్నారు.

### భూహక్కు చట్టాన్ని రద్దు చేయడం
## సాహసోపేతమైన నిర్ణయం

**రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** భూ హక్కు చట్టాన్ని రద్దు చేయడం సాహసోపేతమైన నిర్ణయం అని రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్ పేర్కొన్నారు. ఏపీ భూహక్కు చట్టాన్ని రద్దు చేస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాజమండ్రి బార్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సీఎంకు కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పెల్లూరి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు వీరేంద్రనాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కమిటీ సభ్యులందరితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు, ప్రజల హక్కులకు భంగం కలిగిస్తూ గత ప్రభుత్వం తీసుకున్న భూ హక్కు చట్టాన్ని సీఎం చంద్రబాబు రద్దు చేయడం హర్షనీయమన్నారు. ఈ చట్టం రద్దు కోసం సుమారు 112 రోజులపాటు రాష్ట్రంలోని న్యాయవాదులంతా ఒకే మాటపై ఉద్యమం చేపట్టామని, ఆ ఉద్యమ ఫలితమే నేడు సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం అన్నారు. ఇదే రీతిలో రాష్ట్రంలోని న్యాయవాదులంతా ప్రజా సమస్యలపైన, దేశ భవిష్యత్తు పైన ఆలోచిస్తూ మరింత ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కర్ర హనుమంతరావు, సహ కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి కాశి శ్రీనివాసరావు, లేడీ రిప్రజెంటేటివ్ కొండేటి వరలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ బీర అరుణ్ కుమార్, న్యాయవాదులు నరసింగ శ్రీనివాస్, నామన సీతారాం, కొత్తూరు ఆనంద్ కుమార్, సింగ్ సురేంద్ర ప్రసాద్,నామా సత్యనారాయణ, కనక లింగేశ్వరరావు,సిరిపురపు నాగేశ్వరరావు, నరాల రమణ మూర్తి, పాండురంగారావు, ఎంవి రాఘవరెడ్డి, ఎంవి దుర్గాప్రసాద్, వాణి బాల,పి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

### దాడులుపై స్పందించకపోతే ప్రతిఘటన
## ప్రారంభమవుతుంది

**ప్రతిపక్ష కార్యకర్తలపై నేతలపై దాడులు చేయడమే బిజెపి సిద్ధాంతమా**
**ఎవరు దాడులు చేస్తున్నారో పోలీసులకు తెలుసు ఐనా కేసులేవి**
**రాజ్యసభ సభ్యులు పిల్లిసుభాష్ చంద్రబోస్**




**రామచంద్రపురం, విశ్వంవాయిస్‌న్యూస్ :** ప్రతిపక్ష కార్యకర్తలు నేతలపై దాడులు చేయడమే బిజెపి సిద్ధాంతమా అని,దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే ప్రతిఘటన ప్రారంభమవుతుందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు.శుక్రవారం అనపర్తి లోని వైఎస్సార్సీపి కార్యాలయంలో పిల్లి సుభాష్ చంద్రబోస్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడతూ అనపర్తి నియోజకవర్గంలో ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై జరుగుతున్న దాడులు సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్నానని దాడులు జరిగిన తీరు చూస్తుంటే అసలు దాడులు చేస్తున్న వారికి మానవత్వం ఉందా అని, ఎన్నికలంటే జయాపజయాలు సహజమని,సోషల్ మీడియాలో కామెంట్లు అనేది సహజమని,విమర్శ ప్రతి విమర్శ సహజమని ఇటువంటి వాటిని ఆధారం చేసుకుని దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని, ప్రజల ఇచ్చిన తీర్పును మేము శిరసా వహిస్తున్నామని, మొట్టమొదటిసారిగా అనపర్తి నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా బిజెపి పార్టీ ఎమ్మెల్యేగెలిచారని, బిజెపి గెలిస్తే ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు ఇంతక్రూరంగా చేస్తారని, క్రూరంగా దాడులు జరిపించడమే బిజెపి సిద్ధాంతం అని బిజెపి తరఫున గెలిచిన అనపర్తి శాసనసభ్యుడు అతని అనుచరులు నిరూపిస్తున్నారా అని, బిజెపి పార్టీ గెలిస్తే ఇన్ని అరాచకాలు జరుగుతాయా అని అనపర్తి నియోజకవర్గ ప్రజలలో ఒక అభిప్రాయం ఏర్పడింది అని,ఇకనైనా దాడులు ఆపకపోతే ప్రతిఘటన ప్రారంభమవు తుందని దీనిపై వస్తాయి అధికారులు కలిసి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు పలువులు వైఎస్ఆర్సిపినాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబు

**తొలిసంతకం చేసి మాట నిలబెట్టుకున్న.. ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఆకుమర్తి చిన్నమాదిగ**
**భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీలకు సంబంధించి అన్ని పథకాలను పునరుద్ధరించాలి**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పింఛన్ల పెంపు అన్నా క్యాంటీన్ మెగా డీఎస్సీ లపై మొదటి సంతకం పెట్టిన సీఎం నిర్ణయంపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుమర్తి చిన్న మాదిగ హర్షం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఒక ప్రకటనలో అయన మాట్లాడుతూ 2014 లో రెండు వందల నుండి వెయ్యి రూపాయలు 2019లో దిగిపోయే నాటికి రెండు రూపాయలు పెంచుతూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని అదే జగన్మోహన్ రెడ్డి అవ్వ తాతలకు వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే అవ్వాతాతలకు పెన్షన్ పెరుగుతాదని నమ్మి ఓట్లేసారు కాబట్టి ఎన్డీఏ కూటమి అధికారం లోకి వచ్చిన ప్రమాణ స్వీకారం చేసినా మరుసటి రోజే నాలుగు రూపాయలు పెంచుతూ ఒక్కసారే నిర్ణయం తీసుకున్నందుకు ఎన్డీఏ కూటమికి చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే నిరుపేదవాడు డబ్బుల్లేకుండా పూట గడవలేని పరిస్థితి ఉన్న వాళ్ళు అన్న క్యాంటీన్ కి వెళ్లి ఐదు రూపాయలు పెట్టి కడుపునిండా భోజనం చేసేవారని వారికి కడుపునిండా అన్నం పెట్టేందుకు అన్న క్యాంటీన్ మళ్ళీ పునరుద్ధరణ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే రాష్ట్రంలో నిరుద్యోగంతో ముఖ్యంగా డీఎస్సీ క్వాలిఫై అయ్యి ఈ ఐదేళ్లు ఉద్యోగం కోసం అనేక రకాలుగా ఇబ్బందులు పడిన డీఎస్సీ క్వాలిఫై అభ్యర్థులు చంద్రబాబుని కూటమిని నమ్మి ఓట్లేసారని అందుకే అధికారంలో రాగానే ఇచ్చిన మాటకు నిలబడి మెగా డీఎస్సీ పైన మొదటి సంతకం చేసినందుకు విద్యార్థు లంతా సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈ రాష్ట్రానికి సేవ చేసే అవకాశం కల్పించినందుకు రుణపడి ఉంటారని మేము ఎన్నికలు ముందు చంద్రబాబు నాయుడుని కూటమి ఇచ్చిన హామీలను నమ్మి ఎస్సీ ఎస్టీ నాయకులంతా కూటమి వెంట నడిచి గెలిపించుకున్నామని ఇప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టు కున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీలకు సంబంధించి అన్ని పథకాలను పునరుద్ధరించాలని కూటమిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# మాట నిలబెట్టుకున్నారు.. మాట తప్పని చంద్రబాబు


**మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి, కో ఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, కో ఆర్డినేటర్ పిల్లి సత్య నారాయణమూర్తి తెలిపారు. శుక్రవారం స్థానిక వలసపాకల గ్రామం లోని వారి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మిసత్తిబాబు దంపతులు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీ జీవోపై తొలి సంతకం చేయడం హర్షణీయమన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న చంద్రబాబు 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేశారని చెప్పారు. రాష్ట్రంలోని నిరుద్యోగ ఉపాధ్యాయులకు దీంతో న్యాయం చేశామన్నారు. అదే విధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పింఛన్లు రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచడం. పెంచిన పింఛన్ జూలై 1వ తేదీన రూ.7వేలు, ఆగస్టు నుంచి రూ.4వేల పింఛన్ అమలులోకి రానుందన్నారు. అన్న క్యాంటిన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సన్ దస్త్రాలపై సంతకాలు చేయడం గొప్ప విషయమన్నారు. తొలి రోజున ఆయన తీసుకున్న నిర్ణయాల పట్ల ప్రజలు జేజేలు పలుకుతున్నారని పిల్లి దంపతులు అన్నారు. కూటమి నేతృత్వంలో మన రాష్ట్రంలో ప్రగతి పథంలో పరుగులు తీస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు ఆమోదయోగ్యమైన పరిపాలన అందిస్తుందని తెలిపారు. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండే వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలిపారు. కూటమి తరపున రాష్ట్రం నుంచి మంత్రి పదవులు పొందిన వారికి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంచుతూ వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు నాయకులు తాతపూడి రామకృష్ణ, కాళ్ళ శ్రీను, యాళ్ల రాజా, గుబ్బల ప్రసాదరావు, పడమటి వీరబాబు, పాలిక సతీష్, చల్మాజీ, కేశబోయిన ఏడుకొండలు, చిల్లపల్లి గణపతి, చాట్రాతి సాయిబాబా, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి, గుత్తుల లక్ష్మి, వాసంశెట్టి అంజిబాబు, రాయుడు అనిల్, కంటే సత్తిబాబు, పంపన బుజ్జి, దొమ్మేటి వెంకటరమణ, పంపన కన్నారావు, మాతా లక్ష్మణ్, గుబ్బల సత్తిబాబు, చాట్ర ఇమ్మానుయేలు, వాసంశెట్టి వెంకటరమణ, వాసంశెట్టి ఆంజనేయులు, నాగం బాబులు, వై సుకుమార్, కొమిరిశెట్టి నరసింగరావు, వీరగని వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, కాకరపల్లి శ్యామ్, కోడి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుదే రఘునరేష్‌కు సన్మానం

**కూటమి విజయంలో కీలక పాత్ర పోషించినందుకు**
**కాపునాడు అభినందనలు**
**ఇది సమష్టి విజయమన్న రఘు నరేష్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమండ్రిలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించిన రాజమండ్రి పార్లమెంట్ కాపునాడు అధ్యక్షుడు గుదే రఘు నరేష్ ను స్థానిక దేవీ చౌక్ లోని కాపునాడు రాజమండ్రి పార్లమెంట్ కార్యాలయంలో వివిధ వార్డుల కాపునాడు అధ్యక్షులు పసలపూడి లక్ష్మీనారాయణ, గొర్రెల వేణుగోపాల్, రొక్కం నాగ ప్రసాదుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుదే రఘు నరేష్ మాట్లాడుతూ రాజమండ్రి అసెంబ్లీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, పార్లమెంట్ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరిల అఖండ విజయంలో తనతో పాటు పాలుపంచుకున్న కాపునాడు పార్లమెంటు, నగర కమిటీలు, వార్డు అధ్యక్షులు అందరూ సమిష్టిగా కృషి చేశామన్నారు. తనతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నా మిత్రులు అందరూ కలిసి సుమారుగా రాజమండ్రి అసెంబ్లీ నియోజకవర్గంలో 11 వేల ఓట్లు,పార్లమెంటు నియోజకవర్గంలో సుమారు 40,000 ఓట్లు పోల్ చేయించామని తెలియచేశారు. గత ప్రభుత్వంలో కొంతమంది ప్రజాప్రతినిధులు విర్రవీగి అసభ్య మాటలు, అసభ్య ప్రవర్తనతో ప్రజలకు ఏ విధమైన సేవలు అందించలేదని, ఇప్పుడు కొత్తగా ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి కాపు కులస్తులు సింహభాగం పాత్ర వహించారని, ఈ ప్రభుత్వం అయినా సరే కాపులకు విద్య, ఉద్యోగ రంగాల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ముమ్మిడి వీరబాబు, దేవకివాడ చక్రపాణి, అక్కిరెడ్డి ప్రసాద్, గోపిశెట్టి విజయలక్ష్మి, మేడిశెట్టి పద్మ, ఒరింకల సతీష్, ర్యాలీ రామకృష్ణ, విన్నా వాసు, పిల్ల దుర్గాప్రసాద్, ముమ్మిడి నాగరాజు, కాపునాడు వార్డు అధ్యక్షులు పసలపూడి లక్ష్మీనారాయణ, గొర్రెల వేణుగోపాల్, రొక్కం నాగ ప్రసాద్, వివిడి ప్రసాద్, పడాల వీరబాబు, చలపరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు



**ఏలేశ్వరం. జూన్ 14 .విశ్వం వాయిస్ న్యూస్**
ఏలేశ్వరం: పట్టణంలోని బాలాజీ చౌక్ సెంటర్లో పట్టణ తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు మూదీ నారాయణస్వామి,యువ నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా వరుపుల సత్య ప్రభ రాజా ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో జనసేన బిజెపి కూటమిలో ఇచ్చిన హామీలను ముందుగా ఐదు ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి కోసం సంతకాలు చేయడం జరిగిందన్నారు.మొదటి సందర్భంగా నిరుద్యోగ యువతకు ఉపయోగపడే మెగా డీఎస్సీ,రెండో సంతకం గా గత ప్రభుత్వం సామాన్యుని సైతం భయపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,మూడో సంతకం వృద్ధులు,వికలాంగుల పింఛను పెంపు, నాలుగో సంతకం పేదవాడికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ, ఐదవ సంతకం నైపుణ్య గణన ప్రమాణ స్వీకారం అయిన వెంటనే సంతకం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఇచ్చిన హామీలను త్వరలోనే ప్రవేశపెడతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పి. శ్రీను,రాయుడు చిన్న, ఎండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ,టిడిపి నాయకులు బూర్లుసత్తిబాబు, అనంతరం రాజు,సుంకర వెంకన్న బాబు, కిలా రీ రామచంద్రరావు,శంఖాన్ని బాబ్జి, మామిడి లలిత, పతివాడ రామకృష్ణ, వాగు రాజేష్. కోరాడ కృష్ణ. సామంతుల రాంబాబు. తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి
## తొలి అడుగులు చంద్రన్న చేసిన తొలి 5 సంతకాలు
## ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ సిటీ,విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు జగన్నాధపురం స్వగృహము నందు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు అందచేసే కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటగా మెగా డీఎస్సీ జీవోపై తొలి సంతకం చేసి 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అదే విధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, పింఛన్లు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడం, అన్న క్యాంటిన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సన్ దస్త్రాలపై సంతకం చేయడం జరిగిందని, మోసపూరిత మాయమాటలతో అధికారంలోకి వచ్చిన గత వైసిపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిందని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమికి అధికార పగ్గాలను అందించి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి అడుగులు వేయడానికి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమికి అఖండ విజయాన్ని అందజేయడం జరిగిందని, టీడీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు ఆమోదయోగ్యమైన పరిపాలన అందిస్తుందని తెలిపారు. పెన్షన్ దారులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, యుటిఎఫ్ సభ్యులు, తదితరులు కొండబాబుకి స్వీట్స్ అంద చేసి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, లీగల్ సెల్ సభ్యులు, యుటిఎఫ్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లతోపాటు అందరినీ జగన్ మోసం చేశారు
## ఇది ప్రజా విజయం ఎమ్మెల్యే వనమాడి వెల్లడి



**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లతో పాటు ప్రజలందరినీ వైసీపీ జగన్ ప్రభుత్వం మోసం చేసిందని అందువల్ల ఆ పార్టీకి ప్రజలు ఘోరమైన తీర్పు ఇచ్చి ప్రతి పక్ష పాత్ర లేకుండా చేశారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. శు క్రవారం స్థానిక జగన్నాథపురంలోని వనమాడి స్వగృహంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారులకు వస్తే ఏమి చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రత్యేకమైన మేనిఫెస్టో విడుదల చేసి దానిని నెరవేర్చారన్నారు. అందుకు అనుగుణంగా ఐదు అంశాలపై సంతకాలు చేసి ఇచ్చిన మాట నిలుపుకున్నారన్నారు. డీఎస్సీ నిర్వహణ, భూ హక్కు చట్టం రద్దు, సామాజిక పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ల తిరిగి పునరుద్ధరణ, ప్రతిభ పాట వాలు పెంపు వంటి ఐదు అంశాలపై చంద్రబాబు తొలి సంతకాలు చేసి హామీలు నిలుపుకున్నారన్నారు. అధిక శాతం మంది వాలంటీర్లను బలవంతంగా రాజీనామా చేయించి వాళ్ళ కుటుంబాలను వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులు పాలు చేశారని వారికి న్యాయం కోసం ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు. కాకినాడలో 2014లో కాకినాడను స్మార్ట్ సిటీ చేసామని రెండేళ్ల పాటు ఆ నిధులతో టీడీపీ ప్రభుత్వం సద్వినియోగ పరిచినదని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎక్కడ గొంగళి అక్కడే అన్నట్టుగా అభివృద్ధి కుంటుపడేలాగా తయారు చేసిందన్నారు. కాకినాడ నగర అభివృద్ధి కోసం తాను ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేశానని ఆ అభివృద్ధి కోసం ప్రయత్నిస్తానని కొండబాబు చెప్పారు. ఇది కాకినాడ ప్రజలు విజయమని వారికే అంకిత ఇస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలు అమలు చేసి ప్రజా మన్ననలను పొందుతాదని ఆయన హామీ ఇచ్చారు.కొండబాబుతో పాటు కాకినాడ సిటీ టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు, యువత, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత మీకు కల్పిస్తామని హామీ



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** చైల్డ్ రైట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ల్యాంప్ స్టేట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ ఆధ్వర్యం లో కొత్తపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుండి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీ తో విజయం సాధించిన బండారు సత్యానందరావు ని కలసి ప్రత్యేక ప్రతిభవంతుల కమిటీ నుండి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా లాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ముద్రించిన దివ్యాంగ, బాధిత అవసరాల లో ఉన్న బాలల సమగ్ర అభివృద్ధి కరదీపిక పుస్తకాన్ని బండారు సత్యానందరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ కరదీపక లో1995 మరియు 2016 దివ్యాంగుల చట్టంలో పొందుపరిచిన 21 రకాలైన దివ్యాంగులను సదరం వెబ్సైట్ నందు నమోదు చేయాలి. ప్రత్యేక అవసరాలు గల పిల్లల హక్కులు మరియు వారి యొక్క అభివృద్ధి, వారి సంరక్షణకు సంబంధించిన విషయాలు తో కూడిన వాటిని పొందుపరచడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు 6000 పెన్షన్ మంజూరు చేశారని దానిని జూలైలో మీరు అందుకుంటారని అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత మీకు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెం ఆలమూరు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ బొమ్మలున్న పట్టాదారు పాసు పుస్తకాలు దగ్ధం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముఖచిత్రంతో రైతులకు కొత్తగా పంపిణీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను లబ్దిదారులైన రైతులే స్వయంగా దగ్ధం చేసి తమ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసిన ఘటన ఇది. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని రామాలయం వద్ద శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జగన్ ఫోటోలతో ఉన్న తమ పట్టాదారు పాసు పుస్తకాలను జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు నేతృత్వంలో రైతులు దగ్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ఐదు నిర్ణయాల అమలుకు శ్రీకారం చుట్టడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఇతర మంత్రివర్గ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపే కార్యక్రమాన్ని శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించారు. చేబ్రోలు జనసేన నాయకుల, జన సైనికులు, జనసేన కార్యకర్తలు, వీర మహిళలు, రైతులు, ప్రజల సమక్షంలో కేకును కట్ చేసి, అందరికీ స్వీట్లను పంచి సంబరాలు జరుపు కున్నారు. తర్వాత పాసు పుస్తకాలను దగ్ధం చేసి జగన్ ఫోటోలు పట్ల రైతులు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు మన రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ రాక్షస పాలన అంతమై, ఎన్.డి.ఎ. కూటమి టజనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీలఊ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజలకు సంబంధించిన 5 నిర్ణయాలు కూడా ప్రజలకు ఎంతో మేలు చేసేవిగా ఉన్నవని తెలిపారు. చంద్రబాబు మొదటిగా మెగా డీఎస్సీ నియామకాల దస్త్రంపై సంతకం చేయడం పట్ల నిరుద్యోగులు ఎంతో హర్షిస్తున్నారు అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు రెండో సంతకంతో రైతు కుటుంబాలు, అన్ని రకాల పింఛన్లను పెంచే దస్త్రంపై మూడో సంతకంతో పింఛను లబ్దిదారులు, వారి కుటుంబాలు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు నాలుగో సంతకంతో సామాన్యులు అందరు, నైపుణ్య గణనపై ఐదో సంతకంతో కార్మిక సంఘాలు, ఇతర సంఘాల సభ్యులూ ... ఇలా అన్ని వర్గాల ప్రజలు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని శ్రీనివాస్ వెల్లడించారు. ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఏర్పాటైన రెండో రోజే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఇంత న్యాయం, అభివృద్ధి జరిగితే మిగిలిన 5 సంవత్సరాల్లో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రజలు ఊహించని అభివృద్ధి, న్యాయం జరుగుతుందని శ్రీనివాస్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జనసేన నాయకులు అల్లం దొరబాబు, దమ్ము చిన్నా, కడారి సతీష్ కుమార్, దూళ్ళ సీతారామయ్య, మట్ల సత్తిబాబు, ఓరుగంటి నాగేశ్వరరావు, ఉక్కుజూరి వెంకటరమణ, లోకరెడ్డి అప్పారావు, సిద్దా లచ్చబాబు, దూళ్ళ కొండబాబు, దూళ్ళ ముద్దులు, యాదాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి
## సహకరించండి బండారుకు మండపేట జోనల్ చైర్మన్ వినతి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని మండపేట జోనల్ ప్రైవేటు స్కూల్స్ మేనేజ్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్, ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిరిడి సాయి విద్యాసంస్థల చైర్మన్ టి. ఉమారాణి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కోరారు.బండారు ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా ఉమారాణి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండపేట జోనల్ పరిధిలో మండపేట,కొత్తపేట,అనపర్తి నియోజకవర్గాల పరిధిలో 10 మండలాల్లో సుమారు 175 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని వీటిలో చిన్న కాన్వెంట్ల యాజమాన్యం పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వారి పరిష్కారానికి తగిన సహకారం అందించాలని ఎమ్మెల్యే బండారును ఉమారాణి ఆయన నివాసంలో కోరారు.




# పపంచ రక్త దాన దినోత్సవం

**ఇప్పటివరకు 16 వేలకు పైగా రక్త దానం కాకినాడ రాజమహేంద్రవరం అమలాపురం హాస్పటల్ లో పేషెంట్లకు 34 మంది రక్తదానం**




**కొత్తపేట,విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం అండ్ హనుమాన్ వ్యాయామ కళాశాల వారు అమలాపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలకు మరియు రక్తహీనత బాధపడుతున్న వారికి అదే విధంగా కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న యాక్సిడెంట్ గురైన వ్యక్తికి రాజమండ్రి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తల సేమియా పేషెంట్లకు 34 మంది రక్తదానం చేశారు ఇప్పటివరకు 16 వేలకు పైగా రక్త దానం చేసాము అని శ్రీనివాస్ అన్నారు అమలాపురం బెడ్ బ్లడ్ బ్యాంకులో రక్త దానం చేసిన దాతలు వి గౌతమ్ రాజ్ పి శ్రీను జై సతీష్ కుమార్ ఎన్ చంద్రశేఖర్ కే వెంకట్ ఈ ఉదయ్ కుమార్ ఎన్ నాగరాజు ఎం సూర్య బి సురేష్ పి సూర్య ఎం సందీప్ కుమార్ పి దినేష్ ఇంకా దాతలు మాకు సహకరించాలి అని ప్రపంచ రక్తదానం దినోత్సవం సందర్భంగా డాక్టర్ జిమ్ యోగా శ్రీనివాస్ కోరారు.

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం చేయవచ్చు
## ఐటిడిఏ పిఓ.కావూరి చైతన్య



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** రక్తదానంతో మరొకరికి ప్రాణదానం చేయవచ్చని చింతూరు ఐ టి డి ఏ ప్రాజెక్టు ఆఫీసర్ కావూరి చైతన్య తెలిపారు. శుక్రవారం చింతూరు ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని పీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం నష్ట పోయిన వారికి గాని , అత్యవసర పరిస్థితుల్లో రక్త హీనతతో బాధపడే వారికి గానీ రక్తం కావలసి వస్తే మరొకరు రక్త దానం చేసి ప్రాణాలు కాపాడే పరిస్థితి ఉంటుందని తెలిపారు. కనుక యువత ప్రతీ ఒక్కరూ రక్త దానం చేసేందుకు ముందుకు వచ్చినట్లయితే మరొకరి ప్రాణాలు నిలిపే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ యూనిట్ లో రక్త నిల్వలు అవసరం మేరకు ఎప్పుడు అందుబాటు లో ఉండే విధంగా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా 20 మంది చింతూరు ప్రెస్ క్లబ్ , తెలుదేశం యువత తులసిపాక వైద్యులు డా. ఉదయ్ నలుగురు సిబ్బంది ఆధ్వర్యంలో రక్తదానం చేయడం జరిగింది. వీరందరిని పీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎంవీ కోటిరెడ్డి , ఆర్థోపెడిక్ వైద్యులు డా. కౌషిక్, జనరల్ మెడిసిన్ డా.ఎం సాయి కిశోర్ , ఇఎన్ టి డా. జోత్స్న ప్రియ భవాని , పిడియాట్రిషన్ డా.హర్ష , గైనకాలజిస్టు డా.శశికళ , డా. స్పందన , తులసిపాక పీ హెచ్ సి వైద్యులు డా. ఉదయ్ కుమార్ రెడ్డి , హెడ్ నర్స్ కె.కుమారి ప్రెస్ క్లబ్ నాయకులు ఎస్ కె. రియాజ్ , తెలుగుదేశం యూత్ నాయకులు , ఎన్ జగదీష్ , చింతూరు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రామశేఖర్, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి సుభాష్



**విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం** కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలంలోని కేతనపల్లి వద్ద 216వ జాతీయ రహదారిపై జరిగిన యాక్సిడెంట్లో వృద్ధుల కుటుంబాలకు టిడిపి రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ సంతాపం తెలిపారు.ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని వ్యక్తం చేశారు.గాయ పడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని అధికారులను కోరారు.అలానే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని అన్నారు.అలానే ఘటన జరిగిన ప్రదేశంలో అక్కడవున్న ప్రజలు సకాలంలో స్పందించి సహాయపడిన వారందరికీ ధన్యవాదములు తెలియజేసారు.మొదటి సారిగా అసంబ్లీ ఎన్నికలలో భారి మెజారిటీతో గెలుపొంది ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో కార్మిక శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి జిల్లాకు రానున్న తరుణంలో నియోజకవర్గం ప్రజలు సంబరాలు చేసుకుంటూ తమ అభిమాన నాయకుడు సుభాష్ కి భారి ర్యాలితో స్వాగతం పలికెందుకు టీడీపీ జనసేన బీజేపీ పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.

# నేడు అవిడి గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కొత్తపేట,విశ్వం వాయిస్ న్యూస్.** శనివారం నాడు 11కే వి లైన్ లో విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయు నిమిత్తం అవిడి గ్రామానికి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎం. రవికుమార్ గారు తెలిపియున్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# సరైన సమయంలో చంద్రబాబుకి మంచి అవకాశం

- పవన్ కళ్యాణ్ కృషి కారణంగానే మోదీ ప్రధాని అయ్యారు
- బిజెపితో కలవకపోయినా చంద్రబాబు, పవన్ లకు నష్టం ఉండేది కాదు
- చంద్రబాబు తన పలుకుబడిని రాష్ట్ర ప్రయోజనాలకు వాడుకోవాలి
- కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టాలి
- తెలంగాణలోని ఆస్తుల పంపకం తేల్చుకోవాలి
- రాష్ట్ర విభజన తీరుపై పార్లమెంట్ లో చర్చ కోసం పట్టుబట్టాలి
- ఈవీఎం లపై వస్తున్న అపోహల నిగ్గు తేల్చాలి
- మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం వలన రాష్ట్రంలో కూటమి అద్భుత విజయం సాధించడంతో పాటు కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చిందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణకుమార్ విశ్లేషించారు. బిజెపితో పొత్తులో ఉంటూనే తెలుగుదేశంతో జతకట్టడం, ఆతర్వాత బిజెపిని కూడా పొత్తులో చేర్చడం వంటి విషయాల్లో పవన్ కళ్యాణ్ చూపిన చొరవ కారణంగానే మోదీ ప్రధాని కాగలిగారని ఆయన అన్నారు. బిజెపితో కలవకపోయినా చంద్రబాబు, పవన్ లకు నష్టం ఉండేది కాదని ఆయన తేల్చారు. సీఎం చంద్రబాబుకు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఆయన అభినందనలు తెలిపారు. స్థానిక ప్రకాశం నగర్ లోని ధర్మంచర హాలుపైన బుక్ బ్యాంకులో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుంచి సాధించాల్సినవి చాలా ఉన్నాయని, బిజెపికి స్పష్టమైన మెజార్టీ రాకపోవడం, ప్రభుత్వ ఏర్పాటుకు తెలుగుదేశంపై ఆధారపడాల్సి రావడం శుభపరిణామంగా ఉండవల్లి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం చంద్రబాబు కేంద్రంపై వత్తిడి తెచ్చి మంచి చేస్తారన్న భావన ప్రజల్లో ఉందని ఆయన అన్నారు. అందుకే కేంద్రంలో స్పష్టమైన మెజార్టీ లేని సమయంలో ఇక్కడ తెలుగుదేశం కూటమి రావడం, సరైన సమయంలో చంద్రబాబుకి వచ్చిన గొప్ప అవకాశంగా ఉండవల్లి అభివర్ణించారు. కేంద్రం నుంచి రావాల్సినవని రాబట్టుకోవడంలో పాటు చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి తెలంగాణ సీఎం గా ఉన్నందున తెలంగాణ నుంచి రావాల్సిన



ఆస్తుల పంపకం సొమ్ముని కూడా రాబట్టడానికి చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. కేంద్రంలో బిజెపికి సొంతంగా మెజార్టీ రాకపోవడంతో మోదీకి కూడా అహంకారం ఇప్పుడు తగ్గిందని ఉండవల్లి వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నవారికి అహంకారం తగదని ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భాగవత్ తాజాగా చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావిస్తూ చాలా మంచి మాట చెప్పారన్నారు. ఒక విధంగా మోదీని ఉద్దేశించి చేసి వ్యాఖ్యానించి ఉంటారని అన్నారు. అన్యాయంగా జరిగిన రాష్ట్ర విభజన గురించి పార్లమెంట్ లో చర్చ జరిగే విధంగా చంద్రబాబు ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. అలాగే ఈవీఎం లపై వస్తున్న ఆరోపణలు, అపోహల నిగ్గు తేల్చేందుకు కూడా చొరవ చూపాలని కోరారు. జగన్ చేస్తున్న పనులు కక్ష పూరితంగా ఉన్నాయని మధ్యతరగతి ప్రజలు భావించారని, దీనికి తోడు లిక్కర్ అధిక రేట్ల కారణంగా పేద వర్గాలు జగన్ కు దూరం అయ్యారని ఉండవల్లి విశ్లేషించారు. 2019లో టీడీపీకి వచ్చిన ఓట్ల కంటే ఇప్పుడు వైసీపీకి ఎక్కువ వచ్చాయని ఆయన పేర్కొంటూ జగన్ కు 11 సీట్లు వచ్చినా చాప్టర్ క్లోజ్ అయినట్లు కాదని అన్నారు. రాజకీయాల్లో నిస్సహాయత, నిస్సత్తువ అసలు పనికిరావని ఆయన పేర్కొన్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లలో విపక్షాలకు అతి తక్కువ సీట్లు వచ్చిన సందర్భాలు, మళ్ళీ అధికారంలోకి వచ్చిన సందర్భాలను ఆయన గణాంకాలతో సహా ప్రస్తావిస్తూ, రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. అంతెందుకు గత ఎన్నికల్లో 23సీట్లు మాత్రమే వచ్చిన చంద్రబాబు కసితో పనిచేసి మళ్లీ అధికారంలోకి వచ్చారని ఆయన గుర్తుచేసారు. చంద్రబాబుని అరెస్టు చేయడం జగన్ చేసిన పెద్ద తప్పిదంగా ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా స్పష్టంచేశారు. అరెస్టు చేసిన వెంటనే ఈ విషయం చెప్పానని ఆయన గుర్తుచేశారు. జగన్ కి ఓటర్లు మాత్రమే ఉన్నారని, పార్టీ నిర్మాణం లేదని ఆయన విశ్లేషిస్తూ, రానున్న ఐదేళ్లు పార్టీ నిర్మాణంపై జగన్ దృష్టి పెట్టాలని ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బూతులు మాట్లాడటం కాకుండా ప్రజల సమస్యలపై మాట్లాడే విధంగా వైసీపీ అధికార ప్రతినిధులను పెట్టుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. సీబీఐ కేసుల్లో జగన్ అరెస్టు అయ్యే అవకాశం లేదని, అయితే చార్జిషీట్లు ధాఖలైనందున తీర్పు వచ్చి రెండేళ్లకుపైగా శిక్ష పడితే పోటీకి అనర్హుడు అవుతారని ఒక ప్రశ్నకు సమాధానంగా ఉండవల్లి చెప్పారు.

## రక్తదానం చేద్దాం ప్రాణదాతలు అవుదాం







**విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం:**
ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు వెలగల ఫణి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇరవై మంది రక్తదానం చేసి,యాభై మంది రక్త దాతలు బ్లడ్ గ్రూపులు అందించి అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేస్తా మని ప్రతిజ్ఞ చేశారు.రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు తొగరు మూర్తి రక్తదాతలతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జరిగిన సమావేశంలో తొగరు మూర్తి మాట్లాడుతూ వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రక్తదానానికి ముందు మీరు ఒక సాధారణ మనిషి కావచ్చు కానీ చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వారి కళ్ళల్లో వెలుగులు నింపి.మీరు విశ్వమంత గొప్పగా కనిపిస్తారని తెలిపారు.నాఅనుకునే వారు స్వార్థంతో,భయంతో ఉండిపోతే ఏ రక్త సంబంధం లేని మీవంటి మానవతావాదులు చిరునవ్వుతో రక్తం దానం చేస్తూ రక్తసంబంధం ఏర్పరుచుకుని ప్రాణాలు కాపాడుతున్నారని తెలిపారు.రక్త దానం చేసే దాతకు కులం లేదు మతం లేదు ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడమే తన లక్ష్యమని తెలిపారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే కేన్సర్ ముప్పు తగ్గుతుందని,సంవత్సరంలో ఒక్కసారైనా రక్తదానం చేస్తే తొంబై శాతం గుండెపోటు ముప్పు తగ్గించుకోవచ్చు అని తెలిపారు.రక్తంలో అధికంగా ఉండే ఇనుము శాతం వల్ల రక్తనాళాలు పూడికపోయి గుండేపోటు,నొప్ప ఉంటుందని,రక్తదానం తో ఈ ఇనుము నిల్వలు తగ్గి తద్వారా కాలేయం ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్లుతెలియజేస్తున్నారని తెలిపారు.ఒక్కసారి రక్తదానం చేయడం వలన 650 కిలో క్యాలరీలు తగ్గి శరీర బరువు అదుపులోకి వస్తుందని తెలిపారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షులు వెలగల ఫణికృష్ణారెడ్డి ప్రారంభించారు. బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్,సత్తిరెడ్డి రవికుమార్ ఆంధ్ర ప్రకాష్,ఫణికృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు,సాయి,మహేష్, సత్య నారాయణమూర్తి తదితరులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ డాక్టర్ సునీత సిబ్బంది చింతపల్లి వాసు,ప్రభాకర్ శర్మ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.


# జూలై 7న వరంగల్ ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి

- అన్ని విభాగాల నూతన కమిటీల నిర్మాణానికి సిద్ధం కండి
- మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్



**భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :**
జూలై 7న వరంగల్ పట్టణంలో జరిగే ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు , మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియార్ పిలుపునిచ్చారు. స్థానిక ఆదర్శ్ నగర్ కాలనీ నందు ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి , ఎంఎంఎస్ , అనుబంధ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్ పాల్గొని మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ లో నిర్వహించబోతున్న ఆత్మగౌరవ కవాతుని జయప్రదం చేసేందుకై ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి , ఎంఎంఎస్ అనుబంధ సంఘాల నాయకులు , కార్యకర్తలు వ్యక్తిగత బాధ్యత తీసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. మహా జననేత మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా నూతన కమిటీల నిర్మాణాన్ని గ్రామ , మండల , వార్డు , కాలనీ పరిధిలో ఉన్న వివిధ విభాగాలకు నూతన కమిటీలు ఈనెల 21 వరకు నిర్మాణం చేపట్టాలని , ఈనెల 22న గ్రామం , వార్డు , కాలనీ పరిధిలో సన్నాహక కవాతులు నిర్వహించాలని , ఈనెల 23 నుండి 30 వరకు పట్టణ , మండల కమిటీలను పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టాలని , జులై 1న పట్టణ , మండల సన్నాహక కవాతులు నిర్వహించాలని , ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి , ఎంఎస్ఎఫ్ , ఎంఈఎఫ్ , ఎంఎల్ఎఫ్ , ఎంఎంఎస్ , ఎంజేఎఫ్ , ఎంకెఎంలతో పాటు మనకున్న అన్ని విభాగాలకు జులై 3న పూర్తిస్థాయి జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని , జులై 5న అన్ని జిల్లా కేంద్రాల్లో కనీసం 2 కిమీల వరకు తగ్గకుండా జిల్లా కేంద్రంలో అత్యంత ప్రధాన కూడలిలో అన్ని విభాగాలకు చెందిన వేలాది మందితో సన్నాహక కవాతులు నిర్వహించాలని , జులై 6న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు చేయాలని , ఇప్పటివరకు జెండా ఆవిష్కరణలు చేయని గ్రామాల్లో వెంటనే నూతనంగా జెండా దిమ్మెలు నిర్మించి జెండా ఆవిష్కరణ జరపాలని , అందుకోసం ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి , ఎంఎంఎస్ నాయకత్వం ప్రతి గ్రామంలో పర్యటించాలని , జూలై 7 న ఛలో వరంగల్ కి మన ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో డ్రెస్ కోడ్ తో వరంగల్ కు తరలి రావాలని , క్రమశిక్షణతో ఆత్మగౌరవ కవాతును నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత మహాజన్ , జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క మహాజన్ , కంచర్ల కుమారి మహాజన్ , మాదిగ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె సుహాసిని మాదిగ , జిల్లా ఉపాధ్యక్షురాలు వేల్పుల సూర్యవాణి మాదిగ , కార్యదర్శి కొప్పుల నాగమణి మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోట ప్రభాకర్ మాదిగ , పట్టణ ఉపాధ్యక్షులు పింగిలి నాగరాజు మాదిగ , బచ్చలకూరి జానీ తదితరులు పాల్గొన్నారు.

## సత్తిబాబు రాజుని సత్కరించిన టీడీపీ నాయకులు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:**
అమలాపురం నియోజకవర్గం, అల్లవరం మండలం గోడి గ్రామం తెలుగుదేశం పార్టీ గోడి గ్రామ ఎంపీటీసీ కాండ్రేగుల వాణి అచ్యుతం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు ,కార్యకర్తలు, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అఖండ విజయం సాధించినందుకు శుక్రవారం మర్యాదపూర్వకంగా అల్లవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణరాజు ని ఆయన స్వగృహం వద్ద కలిసి సత్తిబాబు రాజు తెలుగుదేశం పార్టీ విజయం కోసం తమకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించినందుకు ఆయన్ని దుస్సాలువాతో సత్కరించి గ్రామస్తులను పరిచయం చేసినారు. అనంతరం అమలాపురం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు అఖండ విజయం సాధించినందుకు వారిని దుస్సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అలాగే అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ అఖండ విజయం సాధించినందుకు వారిని కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కదలి అచ్యుత రామారావు, దొమ్మేటి బుజ్జి, బట్టేలంక బేతాళుడు, వద్దనపు వెంకటేశ్వరరావు, మధుర పండు, వర్ధనపు కృష్ణ ,పోతుల ప్రసాద్, కుక్కల ప్రసాద్, కుడుపూడి రామకృష్ణ ,కుక్కల సాంబశివరావు మరియు తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరియు ర్యాలీ చేసిన ఆదిత్య ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలల ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు శుక్రవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం జరిపారు. ముందుగా ఉదయం ఎనిమిది గంటలకు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి సూపరింటెండెంట్ ఎం.లక్ష్మీ సూర్య ప్రభ చేతుల మీదుగా ర్యాలీని ప్రారంభించారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి సెలబ్రేటింగ్ 20 ఇయర్స్ గివెన్ డ్యూటీ బ్లడ్ డొనేషన్ డొనేట్ బ్లడ్ సేవ్ లైఫ్ వంటి నినాదాలతో 100కు పైచిలుకు వాలంటీర్లు ఈ ర్యాలీని నిర్వహించారు డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్ వి రమాదేవి ఆధ్వర్యంలో జరిపిన ఈ కార్యక్రమంలో ఆదిత్య వాలంటీర్లు 30 యూనిట్స్ బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి .వి .ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ నే విద్యార్థులు ఎప్పుడు ఇలాంటి విషయంలో ముందు ఉంటారని ఇప్పుడు ఎం లక్ష్మీ సూర్యప్రభ ప్రారంభించడం గర్వంగా ఉందని చెప్పారు. అనంతరం ప్రతిజ్ఞ బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ రాజశేఖర్ తో చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి సూర్యనారాయణ (డెర్మటాలజీ) డాక్టర్ ఎం. వెంకటలక్ష్మి హెచ్. ఓ .డి (పేథాలజీ) ఆర్ఎం.ఓ . ప్రణవ్, డాక్టర్. పి. సుజాత బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి , ఇండియన్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, మహాలక్ష్మీ,రమణ,పాల్గొనగా ఎ. సి. టి .ఓ .షరీఫ్ వాళ్ల కుమారుని సైతం రక్తదానం చేయించడం గమ నార్హం. అనంతరం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల నుండి వైస్ ప్రిన్సిపాల్ ఆనందరావు మరియు సూపరింటెండెంట్ సుధాకర్ ర్యాలీని ప్రారంభించగా , 20 సంవత్సరాల రక్తదాన కార్యక్రమాన్ని ఉత్సవంగా జరుపుకొనుటకు భారీ ఎత్తున 100 మంది ఉభయ కళాశాలల వాలంటీర్లతో ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా వి. ఎల్. పురం నుండి తిలక్ రోడ్ మీదుగా పైన చెప్పిన నినాదాలతో ప్రజలలో అవగాహన కల్పించుతూ చేయడం.ముదావహం అని డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బి హెచ్.వి రమాదేవిలు తెలియజేశారు. ఆదిత్య కళాశాలల నుండీరక్తదానం కార్యక్రమం చేసినందుకు చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు..ఈ కార్యక్రమంలో ఆదిత్య ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. జి.వి.ఎస్.నాగేశ్వర రావు,డా.బిహెచ్.వి.రమాదేవి,ఎన్. మహేశ్వరి ఎం.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనేక కార్యక్రమాలలో ప్రోత్సహిస్తున్న ఆదిత్య అధినేతలను, డైరెక్టర్ ఎస్.పి. గంగిరెడ్డినీ, ప్రిన్సిపాల్ ...సి హెచ్.ఫణికుమార్,ఎస్. కె.ఎన్. రెహమాన్ లను,చంద్ర శేఖర్,రామకృష్ణ లను అక్కడి వారు ప్రశంసించారు.

## రక్తదానం ర్యాలీ చేసిన ఆదిత్య

# ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలల ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు శుక్రవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం జరిపారు. ముందుగా ఉదయం ఎనిమిది గంటలకు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి సూపరింటెండెంట్ ఎం.లక్ష్మీ సూర్య ప్రభ చేతుల మీదుగా ర్యాలీని ప్రారంభించారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి సెలబ్రేటింగ్ 20 ఇయర్స్ గివెన్ డ్యూటీ బ్లడ్ డొనేషన్ డొనేట్ బ్లడ్ సేవ్ లైఫ్ వంటి నినాదాలతో 100కు పైచిలుకు వాలంటీర్లు ఈ ర్యాలీని నిర్వహించారు డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్ వి రమాదేవి ఆధ్వర్యంలో జరిపిన ఈ కార్యక్రమంలో ఆదిత్య వాలంటీర్లు 30 యూనిట్స్ బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి .వి .ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ నే విద్యార్థులు ఎప్పుడు ఇలాంటి విషయంలో ముందు ఉంటారని ఇప్పుడు ఎం లక్ష్మీ సూర్యప్రభ ప్రారంభించడం గర్వంగా ఉందని చెప్పారు. అనంతరం ప్రతిజ్ఞ బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ రాజశేఖర్ తో చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి సూర్యనారాయణ (డెర్మటాలజీ) డాక్టర్ ఎం. వెంకటలక్ష్మి హెచ్. ఓ .డి (పేథాలజీ) ఆర్ఎం.ఓ . ప్రణవ్, డాక్టర్. పి. సుజాత బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి , ఇండియన్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, మహాలక్ష్మీ,రమణ,పాల్గొనగా ఎ. సి. టి .ఓ .షరీఫ్ వాళ్ల కుమారుని సైతం రక్తదానం చేయించడం గమ నార్హం. అనంతరం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల నుండి వైస్ ప్రిన్సిపాల్ ఆనందరావు మరియు సూపరింటెండెంట్ సుధాకర్ ర్యాలీని ప్రారంభించగా , 20 సంవత్సరాల రక్తదాన కార్యక్రమాన్ని ఉత్సవంగా జరుపుకొనుటకు భారీ ఎత్తున 100 మంది ఉభయ కళాశాలల వాలంటీర్లతో ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా వి. ఎల్. పురం నుండి తిలక్ రోడ్ మీదుగా పైన చెప్పిన నినాదాలతో ప్రజలలో అవగాహన కల్పించుతూ చేయడం.ముదావహం అని డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బి హెచ్.వి రమాదేవిలు తెలియజేశారు. ఆదిత్య కళాశాలల నుండీరక్తదానం కార్యక్రమం చేసినందుకు చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు..ఈ కార్యక్రమంలో ఆదిత్య ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. జి.వి.ఎస్.నాగేశ్వర రావు,డా.బిహెచ్.వి.రమాదేవి,ఎన్. మహేశ్వరి ఎం.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనేక కార్యక్రమాలలో ప్రోత్సహిస్తున్న ఆదిత్య అధినేతలను, డైరెక్టర్ ఎస్.పి. గంగిరెడ్డినీ, ప్రిన్సిపాల్ సి హెచ్.ఫణికుమార్,ఎస్. కె.ఎన్. రెహమాన్ లను,చంద్ర శేఖర్,రామకృష్ణ లను అక్కడి వారు ప్రశంసించారు.

## మౌలిక వసతులు వైసిపి కంటే తెదేపాలోనే అధికం

### ఎన్డీఏ ఏర్పాటులో పవన్ పాత్ర కీలకం... అభివృద్ధి అంటే టెంకాయలు కొట్టడం కాదు



**కోరుకొండ వాయిస్ న్యూస్ విశ్వం వాయిస్ న్యూస్:** వైసిపి ప్రభుత్వంలో కంటే గత తెదేపా ప్రభుత్వ హయాంలోనే నియోజకవర్గంలోని ప్రజలకు ఎక్కువ మౌలిక వసతులు కల్పించబడ్డాయని ఈ విషయంపై ఏ ఐదు గ్రామాలలో జరిగిన మౌలిక వసతుల కల్పన పై బహిరంగ చర్చకు సిద్ధమా అని రాజానగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చంద్రబాబు నాయుడు టూర్ ప్రోగ్రాం కన్వీనర్ పెందుర్తి వెంకటేష్ సవాల్ విసిరారు. శుక్రవారం కోరుకొండ తెదేపా కార్యాలయంలో పెందుర్తి పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని చాలా అభివృద్ధి చేశామని ప్రజలందరికీ పెద్ద మొత్తంలో డబ్బులు పంపిణీ చేసిన ఓడిపోయామని ప్రజలను నిందించడం సరికాదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు కరోనా కంటే ఎక్కువగా ఇబ్బంది పడ్డారని, ప్రస్తుత తరుణంలో ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి యువత భవిష్యత్తు ముడిపడి ఉందన్న విషయాన్ని గ్రహించి ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజార్టీ ఇచ్చారన్నారు. పాత,కొత్త కలయికతో ఎన్డీఏ ఆధ్వర్యంలో మంత్రివర్గం ఏర్పడిందని బాధ్యతలు చేపట్టిన వెంటనే చంద్రబాబు ఐదు అంశాలపై సంతకాలు చేశారని ఇవి అన్ని వర్గాల ప్రజల్లో వెలుగులు నింపాయన్నారు. ఎన్డీఏ కూటమి ఏర్పాట్లు పవన్ కళ్యాణ్ ముఖ్య భూమిక పోషించి, జన సైనికులకు దిశ నిర్దేశం చేసి ఏకతాటి పైకి తీసుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నియోజకవర్గం భవనాలు కట్టడం అభివృద్ధి కాదని, ప్రజలకు మౌలిక వసతులు కల్పనలో తమ హయంలోనే ప్రజలకు ఎక్కువ మేలు జరిగిందన్నారు. సిసి రోడ్లు కల్పన, సోలార్ లైట్ల ఏర్పాటు, లింకు రోడ్ల ఏర్పాటు, మధురపూడి విమానాశ్రయం విస్తరణ, రాజమండ్రి నుండి గోకవరం నేషనల్ హైవే ఆధునికరణ, మిర్తిపాడు బొబ్బిలిలంక బ్రిడ్జి మంజూరు, సీతానగరం ఆడిటోరియం, నరసన్న డార్మెటరీ వంటి పనులు ఎవరి హయాంలో జరిగాయని ప్రశ్నించారు. నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వంలో ఇసుక మట్టి యదేచ్చగా దోపిడీ జరిగేదని, ప్రకృతి కొండలను సైతం మటుమాయం చేసి వాటితో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఏజెన్సీ నుండి లేఔట్లకు మట్టిని తీసుకువచ్చినట్లు బిల్లులు చూపించి సొమ్ములను భారీగా బుక్కారన్నారు. తాను ఏ ఆరోపణలు చేసిన ఆధారాలు బహిర్గతం చేసే వాడినని, వైసిపి చేస్తున్న ఆరోపణలకు ఎక్కడ ఆధారాలు లేవన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గ్రహించరన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటే టెంకాయలు కొట్టడం కాదని, నిధులు తీసుకొచ్చి టెండర్లు పిలిచి పనులు చేయడం అన్నారు. కోరుకొండ నరసన్న భూములకు సంబంధించి శాసనసభ్యులు బత్తులకు సరైన సూచనలు ఇచ్చి రైతుల సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తెలగంశెట్టి శ్రీనివాస్, రొంగల శ్రీనివాస్, మింగి లక్ష్మీనారాయణ, కొయ్యే సామ్యూల్, నూనె వెంకన్న, కట్టా సత్తిబాబు, కామిశెట్టి దొరబాబు, దాచేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


## అక్రమ మద్యం మత్తు పదార్ధాలపై విస్తృత దాడులు



### జిల్లా ఎస్ పి ఎస్ శ్రీధర్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి ఎస్. శ్రీధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పి ఎస్. ఖాదర్ బాషా పర్యవేక్షణలో అనగా 13.06.2024 న జిల్లా పోలీసులు వారు జిల్లా అంతటా అక్రమ మద్యం మరియు మత్తు పదార్థాలపై విస్తృత దాడులు జరిపినారు. అదే విధంగా మద్యం త్రాగి వాహనాలు నడుపుతున్న వ్యక్తులను అరెస్ట్ చెయ్యడం జరిగింది. ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా నిన్న అనగా 13.06.2024 న అమలాపురం సబ్-డివిజన్ డిఎస్పి ఎమ్. మహేశ్వర రావు ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. కొండయ్య ఆధ్వర్యంలో ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ డి. సురేష్ బాబు మరియు సిబ్బంది విస్తృత దాడులు చేపట్టి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 12 నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్ (ఖరీదు రూ. 1476/-) లను స్వాదీనపరచుకుని మూడు కేసులను నమోదు చేసినారు. ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా నిన్న అనగా 13.06.2024 న కొత్తపేట సబ్-డివిజన్ డిఎస్పి కె. వెంకట రమణ, రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎమ్. రాం కుమార్ ఆధ్వర్యంలో ఆలమూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఎల్ .శ్రీను మరియు సిబ్బంది కలసి మార్గాని చంద్ర శేఖర్, మడికి గ్రామము అను వ్యక్తిని అరెస్ట్ చేసి అతనివద్ద ఉన్న 5 లీటర్ల నాటు సారాయి స్వాదీనపరచుకుని ఒక కేసును నమోదు చేసి కోర్టు ద్వారా రిమాండ్ కు పంపడమైనది. అదే విధంగా అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ మరియు ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం త్రాగి మోటార్ సైకిల్ నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి పైన రెండు కేసులు నమోదు చెయ్యడం జరిగింది. మద్యం త్రాగి వాహనాలు నడిపితే అటువంటి వారి వాహనాలను సీజ్ చేయడమే కాకుండా వారిపై కేసులు నమోదుచేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే విధంగా సైలెన్సర్ లేని వాహనాలపై తిరుగుతూ ప్రజా జీవనానికి ఇబ్బంది కలుగజేస్తే అటువంటి వారిపై కేసులు నమోదుచేసి వాహనాలను సీజ్ చేయడం తో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్ పి ఎస్ శ్రీధర్ హెచ్చరించారు.

## వైద్య సేవలు మెరుగుపర్చండి ఎమ్మెల్యే గొల్లపల్లి




**యానం, విశ్వం వాయిస్ న్యూస్:** యానంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో నూతనం గా నిర్మించిన జిప్మెర్ ఆసుపత్రి లో గల అధికారులతో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో యానాం మరియు పరిసర ప్రాంతాలు ప్రజలకు వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ప్రభుత్వ ఆసుపత్రి విధానం మరి అస్తవ్యస్త పరిస్థితులుతో ఉందని జిప్మర్ లో వైద్య సేవలు సేవకు వేగవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలి అని చూసించారు. ప్రస్తుతం ఒపిడి విభాగం లో నలుగురు వైద్యులు అందుబాటులో ఉన్నారనీ నూటయాభై కి పైగా పేషంట్స్ వస్తున్నారని,అందరికీ కూడా వైద్య పరీక్షలు, మరియు మెడిసిన్స్ అందచేస్తునట్లు ఇంచార్జ్ ఆనంద రాజు తెలిపారు.

## ఈ నెల 27న సీజ్ చేసిన

# వాహనాల వేలంపాట

### భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం , విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన , అన్ క్లెయిమ్డ్ గా నిర్ధారించబడిన 323 వాహనాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తారీఖున వేలంపాట నిర్వహించనున్నట్లు ఎంటిఓ ఓ.సుధాకరరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో సీజ్ చేసిన , వదిలివేయబడిన వాహనాలను వాటి యజమానులు తిరిగి పొందకపోవడంతో ఇట్టి వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఉంచడమైనదని తెలిపారు. ఇందులో 306 ద్విచక్రవాహనాలు , 17 ఆటో , కార్లు మొత్తం 323 వాహనాలు ఉన్నాయని , పోలీస్ శాఖకు సంబంధించి కాలం చెల్లిన టైర్లు , బ్యాటరీలు , స్పేర్ పార్ట్స్ నకు ఈనెల 27వ తారీఖున ఉదయం 10 గంటల నుండి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేలం వేయనున్నట్లు ఎంటిఓ సుధాకరరావు తెలియజేశారు. ఈ వేలంపాటలో పాల్గొనడానికి ఆసక్తి కలవారు 8712682145 నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

## మంత్రి సుభాష్ ని సన్మానించిన

# యాళ్ల దొరబాబు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
అమరావతిలో ఈరోజు రామచంద్రపురం శాసనసభ్యులు మంత్రి వాసంశెట్టి సుభాష్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షులుయాళ్ల దొరబాబు టిడిపి నాయకులు కె వి సత్యనారాయణ రెడ్డి టిడిపి నాయకులు గనిశెట్టి రోహిణి కుమార్ బిజెపి నాయకులు మేకల చంటి

## ఆరుద్రకు ముఖ్యమంత్రి

# అభయం!

**సీఎంను కలిసిన కాకినాడకు చెందిన బాధిత మహిళ ఆరుద్ర**
**తనను కలవడానికి ఆరుద్ర ప్రయత్నించిందని తెలిసి**
**సచివాలయానికి పిలిపించి మాట్లాడిన సిఎం చంద్రబాబు**
**ఆరుద్ర కుమార్తె ఆరోగ్య ఖర్చులకు రూ.5 లక్షలు సాయం**
**ప్రకటించిన సీఎం..పెన్షన్ పై హామీ**



**కాకినాడ ( అమరావతి) :విశ్వం వాయిస్ న్యూస్**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కాకినాడకు చెందిన ఆరుద్ర అనే మహిళ కలిశారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబును తన కుమార్తెతో వచ్చి కలిశారు. కాకినాడకు చెందిన ఆరుద్ర గత ప్రభుత్వ హయాంలో తాను ఎదుర్కొన్న సమస్యలు, వేధింపులను ముఖ్యమంత్రికి వివరించారు. తన కుమార్తె సాయిలక్ష్మీ చంద్ర కు వెన్నులో కణితి ఏర్పడటంతో తీవ్ర అనారోగ్యం పాలయ్యిందని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. గతంలో బిడ్డ వైద్య ఖర్చుల కోసం తన ఆస్తులు అమ్ముకునే ప్రయత్నంలో తనకు ఎదరైన కష్టాలను ఆమె వివరించారు. అమలాపురంలో తన స్థలం విక్రయంలో ఇప్పటికీ ఇబ్బందులకు గురి చేసి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని సీఎం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుద్ర సమస్యలపై స్పందించిన సీఎం....కుమార్తె సాయిలక్ష్మీ చంద్ర కు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ప్రతి నెలా రూ.10 వేల పెన్షన్ అందించనున్నట్లు తెలిపారు. కోర్టులో ఉన్న స్థల వివాదంపై ప్రభుత్వ పరంగా ఎంత వరకు సాయం చేయవచ్చు అనేది కూడా పరిశీలించి అండగా ఉంటామని ముఖ్యమంత్రి తెలిపారు. శ్రీ చంద్రబాబు గెలుపుతో తన కష్టాలు తీరిపోయినట్లు అనిపించిందని....ఇప్పుడు ఎంతో ధైర్యంగా ఉందని ఆమె భావోద్వేగానికి గురయ్యారు. సిఎం ఇచ్చిన భరోసాతో ఆరుద్ర సంతోషం వ్యక్తం చేశారు. గతంలో తన సమస్యను అప్పటి సిఎం దృష్టికి తీసుకెళ్లేందుకు తాడేపల్లి క్యాంపు కార్యాలయం వద్ద ప్రయత్నించగా స్పందించలేదని ఆమె అన్నారు. పైగా ఎదురు కేసులు పెట్టి, వివాదాలు సృష్టించి తనను మానసిక హింసకు గురిచేశారని...పిచ్చిదాన్ని అనే ముద్ర వేశారని ఆరుద్ర కన్నీటిపర్యంతం అయ్యారు. ఆరుద్ర కష్టాలు విన్న ముఖ్యమంత్రి...ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని ఆమెకు హామీ ఇచ్చారు.

# రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

### ఘనంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం




**అమలాపురం (విశ్వం వాయిస్ న్యూస్) :** రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని స్థానిక కిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించు కొని రక్తదాన శిబిరాన్ని కిమ్స్ ఆస్పత్రి నందు కిమ్స్ విద్యార్థులతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రతి ఒక్కరు ప్రాణదాతలుగా నిలవాలని ఆయన సూచించారు.ప్రపంచ రక్త దాతల దినోత్సవ సంద ర్భంగా కిమ్స్ మెడికల్ కాలేజి ఆసుపత్రిలో కిమ్స్ వైద్య కళాశాల విద్యార్థులు రక్తదానం చేశార న్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బా రావు వైద్య కళాశాల విద్యార్థులను అభినందించారు. రక్త నిధి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి ఎస్ శర్మ మాట్లాడుతూఅన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని తద్వారా ఆపదలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించవ చ్చునన్నారు.బాధితులకు రక్తం ఇవ్వడం అభినందనీయమ న్నారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం యువత స్వచ్ఛందంగా ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు తలసేమియా జన్యుపరమైన రక్త రుగ్మత వ్యాధని సరైన చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకరంగా మారుతుందన్నారు. జిల్లాలో తలసేమియా వ్యాధితో బాధప డుతున్నారని వారందరికీ ఇరవై నుంచి నెల రోజులలోపు రక్తం అవసరమవు తోందని వారందరి ప్రాణాలు నిలవాలంటే రక్తం ఎంతో అవసరమని తెలిపారు.రక్తం అవసరమై ఆపదలో ఉన్న వారికి మాత్ర మే రక్తం విలువ తెలుస్తుందని పేర్కొన్నా రు. రోడ్డు ఆక్సిడెంట్లు ఇతరత్రా సమ యాలలో రక్తం సకాలంలో అందక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉ న్నాయని తెలిపారు ఆరోగ్య వంతులైన వారు ప్రతీ మూడు నెల కొకసారి రక్తదా నం చేయాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో పాల్గొనడం సమాజం పట్ల వారికున్న బాధ్యతకు నిదర్శనమన్నా రు.ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ శాస్త్ర వేత్త కార్లె లాండ్ స్టీనర్ జ్ఞాపకార్థం మరియు గౌరవార్థం జూన్ 14న రక్తదాన శిబిరాలు ప్రపంచవ్యా ప్తంగా నిర్వహిం చడం జరుగుతో%శీ%దన్నారు. ఎక్కువ పర్యాయాలు రక్తదానం చేసిన చేసిన వారిని ఈ సందర్భంగా సత్కరించు కోవడం జరుగుతుందన్నారు. లా%శీ%డ్ స్టినర్ రక్త వర్గీకరణ చేసిన మహోన్న తమైన వ్యక్తన్నారు ఆయన పుట్టిన రోజైన జూన్ 14 న ఈ రక్త దాన కార్యక్రమాలు చేపడు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్య కళాశాల వైద్యులు దివ్య జ్యోతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకి పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి



**యానం, విశ్వం వాయిస్ న్యూస్:** : వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరం కి సంబందించి విద్యార్ధులకు పుస్తకాలు పంపిణి స్థానిక రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణం నందు నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేతులమీదుగా విద్యార్దులు కి పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మాట్లాడుతూ ఈ నూతన విద్య సంవత్సరంలో యానాం లో ఉన్న అన్ని ప్రభుత్వ స్కూల్ సి బి ఎస్ సిలబస్ ప్రవేశపెట్టడం జరిగిందని విద్యార్దులు ఈ నూతన విద్య విధానాన్ని అర్థంచేసుకోడానికి కొంచెం కష్టంగా ఉంటుందనీ ఉపాధ్యాయులు మరింత కష్టపడి పిల్లలకు విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులు కి ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా ప్రతి యొక్క విద్యార్థి కూడా కష్టపడి మంచి మార్కులుతో చదువుకుని ఉన్నత చదువులకు వెళ్లాలని సూచించారు. గత ఏడాది మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సత్కరించి బహుమతి ప్రదానం అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ పరిపాలనా అధికారి ఆర్ మునిస్వామి, విద్య శాఖ అధికారి ప్రవీణ్ , ఏ డీ పిసి కమిడి ప్రభాకర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్. ఎల్. ఎ. ఆనందరావుని మర్యాదపూర్వంగా కలసిన జనసేన నాయకులు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు ని మర్యాదపూర్వకంగా కలసి అభినందించిన జనసేన పార్టీ మున్సిపల్ కౌన్సిలర్స్ ఏడిద శ్రీను, పడాల శ్రీదేవి , పిండి అమరావతి, గండి హారిక , గొలకోటి విజయలక్ష్మి , తిక్కా రాణి తదితరులు అభినందించారు.

## మంత్రి కందుల దుర్గేష్‌కు అడుగడుగున జనం నీరాజనం


### జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ గజమాలతో స్వాగతం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర మంత్రి, జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ కు అడుగడుగునా జనం నీరాజనాలు పట్టారు. జనసేన రాజమండ్రి ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, గజమాలతో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. నిడదవోలు ఎమ్మెల్యేగా విజయం సాధించి, రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు సంపాదించిన తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లా పర్యటన రావడంతో అడుగడుగుల జనం నీరాజనాలు పెట్టారు.మహిళలు ఉత్సా హంతో హారతులు ఇచ్చి దీవెనలు అందించారు.మంత్రి కందులు దుర్గేష్ చాలా సొంత నియోజకవర్గం నిడదవోలు నుంచి ఊరేగింపుగా విజ్జే శ్వరం కాటన్ బ్యారేజి మీదుగా బ్రిడ్జి మీదగా ధవలేశ్వరం చేరుకుని అక్కడ నుంచి ఊరేగింపుగా రాజమండ్రి చేరు కున్నారు. రాజమహేంద్రవరం ఆల్కట్ తోట, కోటిపల్లి బస్టాండ్, డీలక్స్ సెంటర్, తాడితోట, చర్చ్ సెంటర్, నందం గన్ని రాజు సెంటర్ తదితర ప్రాంతాల్లో జనసేన పార్టీ శ్రేణులు మంత్రి కందుల దుర్గేష్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్, అర్ డబ్ల్యూ ఎస్

# అధికారులతో నల్లమిల్లి సమీక్ష




**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** అనపర్తి మండలం అభివృద్ధి అధికారి కార్యాలయంలో నాలుగు మండలాల ఎండిఓస్ ఈవోస్ (పి ఆర్ అండ్ ఆర్ డి), పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్, ఆర్ డబ్ల్యు ఎస్ డిపార్ట్మెంట్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, నాలుగు మండలాల అసిస్టెంట్ ఇంజనీర్స్, నాలుగు మండలాల గ్రామ పంచాయతీ సెక్రటరీస్ (గ్రేడ్-1) లతో" అనపర్తి నియోజకవర్గం సమీక్షా సమావేశలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం ప్రస్తుత పరిస్థితి పై నాలుగు మండలాల పంచాయతీ సెక్రటరీలు, ఎంపిడివోలు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులుతో కార్యక్రమం అనపర్తి ఎంపిడిఓ కార్యాలయంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా గత 5 సంవత్సరాలుగా అనపర్తి నియజకవర్గంలో జరిగిన అభివృద్ధి,మౌళిక వసతుల కల్పన,అవినీతి ఆరోపణలపై విస్తృతగా చర్చించారు. నియోజకవర్గంలో పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డట్టు అనుమానం రావడంతో వాటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాలని శాఖల ఉన్నతాధికారులను ఆదేశించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడారు.



సినీ వాయిస్ CINEMA

# సూర్య ఫ్యాన్స్‌కి మాఫియా ధమాకా...!

తమిళంతో పాటు తెలుగు లో కూడా భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న హీరో సూర్య ఇప్పటికే కంగువ సినిమాను పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెల్సిందే. శివ దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. కంగువ సినిమా ప్రేక్షకుల ముందుకు రాకముందే మరో సినిమాతో సూర్య రెడీ అవుతున్నాడు. ప్రముఖ తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో సూర్య ఒక సినిమాను చేస్తున్నాడు. అందుకు సంబంధించిన చిత్రీకరణ చకచక జరుగుతుంది. జూన్ 2న ప్రారంభం అయిన ఆ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కార్తీక్ సుబ్బరాజు గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమా కూడా చాలా విభిన్నమైన కాన్సెప్ట్ తో రూపొందుతుంది. హీరో పాత్ర తో పాటు నేపథ్యం కూడా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించడంతో పాటు, మంచి మెసేజ్ కూడా ఉంటుందని అంటున్నారు. తాజా తమిళ మీడియా వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం సూర్య ను దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ రెండు విభిన్నమైన పాత్రల్లో చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. మాఫియా బ్యాక్ డ్రాప్ ను చూపిస్తూనే ఒక పక్కా కమర్షియల్ మూవీగా ఈ సినిమాను దర్శకుడు రూపొందిస్తున్నాడట. ఈ మధ్య కాలంలో సూర్య కాస్త లుక్ ను చేంజ్ చేయడం జరిగింది. అది కార్తీక్ సుబ్బరాజు సినిమా కోసం అనే చర్చ జోరుగా సాగుతోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం వచ్చే ఏడాది సమ్మర్ కు సూర్య, కార్తీక్ సుబ్బరాజ్ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# వెండి తెరపై మళ్లీ సన్నిలియోన్ సచలనం!

నార్త్ నుంచి సౌత్ కి షిఫ్ట్ అయిన నాటి నుంచి సన్నిలియోన్ దూకుడు ఇక్కడ మామూలుగా లేదు. తెలు గులో అవకాశాలంటే రావడ లేదు తప్పు! మిగతా భాషల్లో బాగానే సినిమాలు చేస్తోంది. గత ఏడాది ఒక సినిమాకే పరిమితమైనా ప్రస్తుతం సన్నీ లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. సౌత్ లో తెలుగు మినహా అన్ని భాషల్లో నూ సినిమాలు చేస్తోంది. అది ఐటం పాట కావొచ్చు లేదా గెస్ట్ రోల్ కావొచ్చు. కారణం ఏదైనా సన్ని స్పీడ్ మాత్రం మూములుగా లేదు. కన్నడం, మలయాళః, తమిళ్ అన్ని భాషల్ని కలిపి దున్నేస్తుంది. ప్రస్తుతానికి ఓ పది పన్నెండు సినిమాలు చేతిలో ఉన్నాయి. అందులో కొన్ని షూటింగ్ దశలో ఉండగా మరికొన్ని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లోనూ ఉన్నాయి. తాజాగా ప్రభుదేవా సినిమాలోనూ ఐటం భామగా సైన్ చేసింది. ప్రస్తుతం ఆయన హీరోగా తమిళ్ లో 'పేటరాప్' అనే సినిమా తెరకెక్కుతోంది. ఇందులో వేదిక హీరోయిన్. ఎస్. జె శీను దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో ఐటం భామగా చాలా మంది మంది భామల పేర్లు పరిశీలించారు. ఈ లిస్ట్ లో కొంత మంది హీరోయిన్లు కూడా ఉన్నారు. కానీ వాళ్లందర్నీ కాదని చివరిగా సన్నిలియోన్ ని ఎంపిక చేసారు. ఇది మంచి ఎనర్జిటిక్ సాంగ్ అని ఆ పాటలో ప్రభుదేవా ఎనర్జీని సన్నిలియోన్ మ్యాచ్ చేయగలదని చిత్ర యూనిట్ ఆమెని ఎంపిక చేసినట్లు వార్తలొస్తున్నాయి.




# బికినీలో కేకపుటిస్తున్న కేట్

కేట్ శర్మ యొక్క ఇన్‌స్టాగ్రామ్ చిత్రాలు ఇంటర్నెట్‌లో మంటలను కలిగిస్తున్నాయి, బికినీ, దాని సంక్లిష్టమైన డిజైన్ పొగడ్తతో కూడిన కట్‌తో, ఆమె చుట్టూ ఉన్న సహజ సౌందర్యంతో అప్రయత్నంగా మిళితమై, ఆమె చక్కటి టోన్డ్ ఫిజిక్‌ను హైలైట్ చేస్తుంది. 1997 జూలై 19న భారతదేశంలోని మహారాష్ట్రలోని ముంబైలో జన్మించిన కేట్ శర్మ, రూహ్‌దార్ (2021), తు మేరీ వంటి చిత్రాలలో తన పాత్రలకు ప్రసిద్ధి చెందిన నటి. జిందగీ (2018), మరియు సోనియే (2021). అయితే, ఆమె ప్రతిభ కేవలం నటనకే పరిమితం కాలేదు. మాల్దీవుల నుండి ఆమె ఇటీవలి పోస్ట్‌లు ముఖ్యంగా ఆకర్షణీయంగా ఉన్నాయి, ఆమె శైలి, అందం మరియు ప్రయాణం పట్ల ప్రేమను ప్రదర్శిస్తాయి. కేట్ యొక్క తాజా ఇన్‌స్టాగ్రామ్ ఫోటో ఒకటి ఇంటర్నెట్‌లో తుఫానుగా మారింది. ఫోటోలో, ఆమె సూర్యకాంతిలో స్నానం చేసిన అద్భుతమైన మాల్దీవియన్ సముద్రం దగ్గర లాంగ్ చేస్తూ కనిపించింది. ఆమె తన వెనుక ఉన్న ఆకాశనీలం సముద్రాన్ని సంపూర్ణంగా పూర్తి చేసే మిరుమిట్లు గొలిపే నీలిరంగు బికినీని ధరించింది. బికినీ, దాని క్లిష్టమైన డిజైన్, పొగడ్తతో కూడిన కట్‌తో, ఆమె చుట్టూ ఉన్న సహజ సౌందర్యంతో అప్రయత్నంగా మిళితమై, ఆమె చక్కటి టోన్డ్ ఫిజిక్‌ను హైలైట్ చేస్తుంది. కేట్ ఎంపిక చేసుకున్న ఉపకరణాలు, కనిష్టంగా ఉన్నప్పటికీ సొగసైనవి, ఆమె వెకేషన్ వైబ్‌కి సరిపోతాయి. ఫోటోకు ఆమె క్యాప్షన్, "నీలం ఎప్పుడూ అంత అందంగా కనిపించలేదు ఆమె ఉల్లాసభరితమైన మెచ్చుకునే స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఆమె ప్రయాణం పట్ల తనకున్న ప్రేమను మరింత విశదీకరించింది, ప్రకృతి ఎలా నయం చేస్తుందో తెలియజేసారు.



# ఇండియాలో సత్తా చాటుతోన్న ఐర్లాండ్ నటుడు!

ఐర్లాండ్‌కి చెందిన జేసన్ షా భారతీయ పరిశ్రమలో స్థిరపడ్డాడు. అన్న సంగతి ఎంత మందికి తెలుసు. అవును ఇది పచ్చి నిజం. అంతే కాదు అతడు హిందీతో పాటు తమిళ్ లో కూడా సినిమాలు చేసిన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జేసన్ షా అమెరికా న్యూయార్క్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ట్రైనింగ్ తీసుకున్నాడు. పుట్టి పెరిగింది ఐర్లాండ్ లో . కానీ సినిమాలంటే ఆసక్తి. దీంతో ఇండియాకి వచ్చి సీరియల్స్ లో ఛాన్సులు అందుకున్నాడు. అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకున్న తర్వాత బాలీవుడ్ ప్రయత్నాలు చేసి సక్సెస్ అయ్యాడు. కోలీవుడ్ లో '1947 ఆగస్టు 16', 'కన్జూరింగ్ కన్నప్పన్', 'మిషన్ చాప్టర్ వన్' లాంటి చిత్రాల్లో నటించాడు. ఇటీవల రిలీజ్ అయిన భన్సాలీ 'హీరామండి'లోనూ నటించాడు. ఆ మధ్య రిలీజ్ అయిన తెలుగు సినిమా 'సలార్' లో కూడా నటించాడు. ప్రస్తుతం అలియాభట్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న 'జిగ్రా'లోనూ నటిస్తున్నాడు. హాలీవుడ్ లో అవకాశాలు ఇంతకంటే కష్టంగా ఉంటాయి. అందుకే జేసన్ షా నేరుగా ఇండియాకొచ్చి ఇక్కడ ప్రయత్నాలు చేసి సక్సెస్ అయ్యాడు.




క్రీడా వాయిస్

# క్రికెట్‌లో కర్మభూమి-జన్మభూమి




ఇదో విచిత్రమైన పరిస్థితి.. జన్మనిచ్చిన భూమి వైపు నిలవాలో.. పొట్టచేత పట్టుకుని వచ్చిన కర్మభూమి పక్షాన నినదించాలో తెలియని సందిగ్ధత.. బహుశా ప్రపంచంలో మరెక్కడ టోర్నీ జరిగినా ఇలాంటి ఇబ్బంది రాదేమో..? కానీ, ఈ ఒక్క దేశంలో మాత్రమే ఆ కష్టం. ఇంతకూ ఏమిటిదంతా అంటే.. తొలిసారి టి20 ప్రపంచ కప్ నకు ఆతిథ్యం ఇస్తోంది అమెరికా. ఈ హోదాలో ప్రపంచ కప్ లోనూ అడుగుపెట్టి అదరగొడుతోంది. పొరుగు దేశం కెనడాను మట్టి కరిపించి.. మాజీ చాంపియన్ పాకిస్థాన్ కు షాక్ ఇచ్చింది. బుధవారం భారత్ ను సైతం ఓ దశలో వణికించిది. అయితే, అనుభవంతో ఒత్తిడిని ఎదుర్కొన్న టీమిండియా మ్యాచ్ ను తమ వశం చేసుకుంది. భారత్-అమెరికా మధ్య మ్యాచ్ సందర్భంగా అమెరికాలో స్థిరపడిన, ఉద్యోగాలు చేస్తున్న భారతీయులు అత్యంత డైలమాను ఎదుర్కొన్నారు. ఈ మ్యాచ్ లో తాము పనిచేస్తున్న అమెరికాను సపోర్ట్ చేయాలా? లేక జన్మనిచ్చిన భారత్ గెలవాలని కోరుకోవాలా? తెలియక కొట్టుమిట్టాడారు. కొందరు జన్మభూమి వర్సెస్ కర్మభూమి ప్లకార్డులు పట్టుకుని రావడం కూడా కనిపించింది. దీనికి క్రికెట్ వ్యాఖ్యాతలు.. క్రియేటివిటీని కలిపి ఆధార్ కార్డు వర్సెస్ గ్రీన్ కార్డు అనే కామెంట్ తగిలించారు. పరిణతితో ఆలోచించారు ఇంతటి సందిగ్ధతలోనూ క్రికెట్ అభిమానులుగా ప్రవాస భారతీయులు క్రీడా స్ఫూర్తి చూపారు. ఆటను ఆటలాగా ఆస్వాదించారు. ఏ జట్టు గెలిచినా తమ జట్టేననే భావనలో కనిపించారు. తాము ఏ ఒక్క దేశానికో చెందినవారం కాదనే సందేశం పంపారు. "భిన్నత్వంలో ఏకత్వం" అనేది అటు అమెరికా.. ఇటు భారత దేశం రెండింటిలోనూ కనిపించే సహజ లక్షణమని చాటారు.

# ఒలింపిక్స్‌కు మెస్సీ దూరం



ఫ్రాన్స్ వేదికగా జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో అర్జెంటీనా తరఫున బరిలోకి దిగడం లేదని స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు లియోనెల్ మెస్సీ ప్రకటించాడు. వయసురీత్యా ప్రతి టోర్నమెంట్‌లోనూ ఆడే సామర్థ్యం తనలో లేదని, ఆ దృష్ట్యా ఒలింపిక్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ట్విటర్‌లో తెలిపారు. అలాగే కోపా అమెరికా టోర్నీలో బరిలోకి దిగనున్నట్లు పేర్కొన్నాడు. ఆ టోర్నమెంట్‌లో అర్జెంటీనా జట్టు తన తొలి లీగ్ మ్యాచ్‌ను కెనడాతో 21న తలపడనుంది. ఇక కోపా అమెరికా టోర్నమెంట్ జూన్ 20 నుంచి జులై 14వరకు అమెరికా వేదికగా జరగనుంది. అర్జెంటీనా జట్టు 2008లో బీజింగ్ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో చివరిసారిగా స్వర్ణ పతకం ముద్దాడింది. పారిస్ ఒలింపిక్స్ జులై 26నుంచి జరగనున్న సంగతి తెలిసిందే.

# రేసులోకి ఒమన్‌పై ఇంగ్లాండ్ భారీ విజయం



డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్ టి20 ప్రపంచకప్ సూపర్8 రేసులోకి వచ్చింది. ఒమన్‌తో శుక్రవారం జరిగిన కీలకమైన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో సూపర్8 దశకు చేరుకునే అవకాశాలను మెరుగుపరుచుకుంది. గ్రూప్-బిలో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఒమన్ 13.2ఓవర్లలో 47 పరుగులకే ఆలౌట్ అయింది. ఇది 20 ప్రపంచకప్ చరిత్రలో నాలుగో అత్యల్ప స్కోరు. ఆ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ 3.1ఓవర్లలో 2వికెట్లు కోల్పోయి 50పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఇంగ్లాండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ తన నాలుగు ఓవర్లలో 11 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీయగా, జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్ మూడేసి వికెట్లు తీసి ఒమన్ పతనానికి శాసించారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లోని మొదటి రెండు బంతుల్లో లాంగ్ సిక్సర్లతో బాదిన సాల్ట్, ఆ తర్వాత బిలాల్ ఖాన్ వేసిన మూడో బంతికి బౌల్డ్ అయ్యాడు. 5పరుగులు చేసిన విల్ జాక్స్ కల్లీంముల్లా బౌలింగ్ లో అవుట్ అయ్యాడు. జోస్ బట్లర్(24నాటౌట్‌బీ 8బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్), బెయిర్‌స్టో(8నాటౌట్‌బీ 2బంతుల్లో 2ఫోర్లు) మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆదిల్ రషీద్‌కు లభించింది. ఈ గ్రూప్‌నుంచి ఆస్ట్రేలియా 6పాయింట్లతో ఇప్పటికే సూపర్8కు ప్రవేశించగా.. 2వ స్థానం కోసం స్కాట్లాండ్(5పాయింట్లు), ఇంగ్లాండ్(3పాయింట్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. చివరి లీగ్‌లో స్కాట్లాండ్ జట్టు పటిష్ట ఆస్ట్రేలియాతో, ఇంగ్లండ్‌జట్టు నమీబియాతో ఆఖరి మ్యాచ్‌లలో ఆడాల్సి ఉంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com